



# మన దునియా

RNI Number TELTEL/2023/85680

మన అక్షరం - మన ప్రపంచం



రిపోర్టర్లు కావలెను

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న మన దునియా మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాలు, మండలాలు మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది. రిపోర్టర్లు కావాలి.

ఇంకెందుకు ఆలస్యం... 9490056011,9603969335



సంపుటి : 3 | సంచిక : 265 | ఏప్రిల్ 12 ఆదివారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-





# మద్యం తాగి దొరికితే జరిమానా వేయండి కానీ వాహనాన్ని లాక్కోవద్దు: పోలీసులకు హైకోర్టు కీలక ఆదేశాలు

**మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 11**

తెలంగాణలో వాహనదారులకు.. ముఖ్యంగా ట్రాఫిక్ నిబంధనల విషయంలో పోలీసుల అత్యుత్సాహానికి గురయ్యే వారికి రాష్ట్ర హైకోర్టు భారీ ఊరటనిచ్చింది. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల పేరుతో పోలీసులు ఇష్టానుసారంగా వాహనాలను సీజ్ చేయడంపై ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది.మద్యం సేవించి వాహనం నడిపినంత మాత్రాన ఆ వాహనాన్ని పోలీస్ స్టేషన్‌కు తరలించే లేదా స్వాధీనం చేసుకునే అధికారం పోలీసులకు లేదని హైకోర్టు స్పష్టం చేసింది.

### హైకోర్టు కీలక తీర్పు: వాహనాల సీజింగ్‌కు చెక్!

రాష్ట్రంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు జరుగుతున్న తీరుపై దాఖలైన పిటిషన్లను విచారించిన జస్టిస్ ఈ.వి.వేణుగోపాల్ మోటారు వాహనాల చట్టం పరిమితులను స్పష్టంగా వివరించారు. మద్యం తాగి దొరికితే డ్రైవర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవచ్చని, అంతేకానీ వాహనాన్ని బంధించడం చట్టవిరుద్ధమని ఆయన పేర్కొన్నారు.

### కోర్టు నిర్దేశించిన ముఖ్యమైన మార్గదర్శకాలు ఇవే

పోలీసులు తనిఖీల సమయంలో పాటించాల్సిన నియమాలను కోర్టు వర్గీకరించింది. వాహనంలో ప్రయాణిస్తున్న మరో వ్యక్తికి డ్రైవింగ్ లైసెన్స్ ఉండి అతను మద్యం సేవించకుండా ఉంటే.. వెంటనే వాహనాన్ని అతనికి అప్పగించి పంపేయాలి. ఒకవేళ డ్రైవర్ ఒక్కడే ఉండి, వాహనం నడపలేని స్థితిలో ఉంటే.. పోలీసులు అతని బంధువులకు లేదా స్నేహితులకు ఫోన్ చేయాలి. వారు అక్కడికి వచ్చి వాహనాన్ని తీసుకెళ్లేలా సహకరించాలి. ఎవరూ రాలేని పక్షంలో వాహనాన్ని సురక్షితమైన ప్రదేశంలో పార్క్ చేయించాలి తప్ప, బలవంతంగా పోలీస్ స్టేషన్‌కు తరలించి యజమానులను ఇబ్బంది


(మిగతా 2వ పేజీలో..)


# ఏపీలో మున్సిపల్ పోరుకు సన్నద్ధం

**మన దునియా,ఆంధ్రప్రదేశ్:ఏప్రిల్ 11**

ఆంధ్రప్రదేశ్‌లో మున్సిపల్ ఎన్నికల దిశగా ప్రభుత్వం వేగంగా కసరత్తు ప్రారంభించింది. అమరావతిలో జరిగిన కేబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రులతో ప్రత్యేకంగా చర్చించి, మరో మూడు నుంచి నాలుగు నెలల్లో ఎన్నికలు నిర్వహించేలా సిద్ధం కావాలని సూచించారు.ఎన్నికల కమిషన్‌తో సమన్వయం, ఓటరు జాబితాల సవరణ, వార్డుల పునర్విభజన వంటి అంశాలపై వేగం పెంచాలని ఆదేశించారు. కొత్త జనగణన పూర్తి కాకపోవడంతో 2011 జనాభా లెక్కల ఆధారంగానే ఎన్నికలు నిర్వహించే అవకాశాలు కనిపిస్తున్నాయి.స్థానిక సంస్థల ఎన్నికలు ప్రభుత్వ పనితీరుకు అద్దం పట్టే సందర్భమని పేర్కొన్న సీఎం, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. పట్టణ ప్రాంతాల్లో రహదారులు, డ్రైనేజీ, తాగునీటి సరఫరా వంటి మౌలిక వసతుల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారించాలని


(మిగతా 2వ పేజీలో..)





# బీసీ మహిళల ఉప కోటా కోసం ఢిల్లీని గడగడలాడిస్తాం: కల్వకుంట్ల కవిత

మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాల స్ఫూర్తితో చట్టసభల్లో బీసీ మహిళలకు ఉప కోటా సాధించే వరకు విశ్రమించే ప్రసక్తే లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. పూలే జయంతి వేడుకల సందర్భంగా బంజారాహిల్స్‌లోని జాగృతి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో




(మిగతా 2వ పేజీలో..)


# బెంగాల్ ఉత్సాహం గుజరాత్‌లోనూ చూడలేదు: ప్రధాని మోదీ



పశ్చిమ బెంగాల్‌లో తన ప్రచార సభలకు వస్తున్న జనాన్ని, వారి ఉత్సాహాన్ని తన సొంత రాష్ట్రమైన గుజరాత్‌లో కూడా ఎన్నడూ చూడలేదని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఈరోజు మధ్యాహ్నం తూర్పు బర్ధమాన్ జిల్లాలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడారు. మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఇంత భారీ సభను గుజరాత్‌లో కూడా ఏర్పాటు చేయలేకపోయేవారమని, మే 4 తర్వాత రాష్ట్రంలో మార్పులు రాబోతున్నాయనడానికి ఈ సభలే నిదర్శనమని అన్నారు.


(మిగతా 2వ పేజీలో..)


# జగిత్యాలలో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ: జీవన్ రెడ్డి చేరికకు ముహూర్తం ఖరారు

సాయంత్రం 5 గంటలకు నిర్వహించనున్న బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ కోసం గులాబీ శ్రేణులు సమరోత్సాహంతో సిద్ధమవుతున్నాయి. సుమారు లక్ష మంది జనసమీకరణే లక్ష్యంగా పార్టీ నాయకత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది. ఈ సభకు సంబంధించి అనువైన ప్రదేశాన్ని ఖరారు చేసేందుకు ఈరోజు పార్టీ ముఖ్య నేతలు క్షేత్రస్థాయిలో పర్యటించారు. జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్ రావు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్సీ ఎల్ రమణ, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్


(మిగతా 2వ పేజీలో..)




మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## ఏపీలో మున్సిపల్ పోరుకు సన్నద్ధం

(మొదటి పేజీ తరువాయి)

అధికారులకు సూచించారు. పారదర్శకంగా, వివాదరహితంగా ఎన్నికలు నిర్వహించేందుకు సాంకేతిక వినియోగం పెంచాలని, పరిపాలనా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని నిర్ణయించారు.రాష్ట్రంలో ప్రస్తుతం మున్సిపాలిటీలు, నగర పంచాయతీలు, మున్సిపల్ కార్పొరేషన్ల గడువు ముగియడంతో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ఎన్నికలు నిర్వహించడం రాజకీయంగా కూడా కీలకంగా మారింది. అధికార పార్టీ అభివృద్ధి అజెండాతో ముందుకు సాగుతుండగా, ప్రతిపక్షాలు తమ వ్యూహాలను పదునుపెడుతున్నాయి. రాబోయే మున్సిపల్ ఎన్నికలు రాష్ట్ర రాజకీయ దిశను నిర్ణయించే కీలక పరీక్షగా నిలవనున్నాయి.

## జగిత్యాలలో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ: జీవన్ రెడ్డి చేరికకు ముహూర్తం ఖరారు

(మొదటి పేజీ తరువాయి)

ఇటీవల కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన సీనియర్ నేత జీవన్ రెడ్డి, మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ వసంత తదితరులు కలిసి జగిత్యాలలోని ఎస్‌కేఎన్ఆర్ డిగ్రీ కళాశాల మైదానం, ఓల్డ్ బస్టాండ్ సమీపంలోని కాలేజీ గ్రౌండ్, మోతే రోడ్డు ప్రాంతాలను నిశితంగా పరిశీలించారు. ఈ బహిరంగ సభకు అత్యంత ప్రాధాన్యత ఏర్పడటానికి ప్రధాన కారణం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సమక్షంలో మాజీ కాంగ్రెస్ నేత, మాజీ మంత్రి జీవన్ రెడ్డి అధికారికంగా పార్టీలో చేరనుండటమే. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ గడ్డపై కేసీఆర్‌తో కలిసి పనిచేసే అవకాశం రావడం తన అదృష్టమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తూ, గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనతో పోల్చితే ఈ రెండేళ్లలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని మండిపడ్డారు. రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని, ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం పోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ భారీ సభ ద్వారా ఉత్తర తెలంగాణలో బీఆర్ఎస్ తన పట్టును మరోసారి నిరూపించుకోవాలని భావిస్తోంది.

## బెంగాల్ ఉత్సాహం గుజరాత్‌లోనూ చూడలేదు: ప్రధాని మోదీ

(మొదటి పేజీ తరువాయి)

**బీజేపీ వస్తే టీఎంసీ 15 ఏళ్ల అవినీతిపై శ్వేతపత్రం: మోదీ హామీ**



ఈ సందర్భంగా తృణమూల్ కాంగ్రెస్‌పై మోదీ తీవ్ర విమర్శలు చేశారు. బెంగాల్‌లో బీజేపీ అధికారంలోకి వస్తే, గత 15 ఏళ్ల టీఎంసీ పాలనలో జరిగిన అవినీతిపై శ్వేతపత్రం విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. బీజేపీ వస్తే సంక్షేమ పథకాలు ఆగిపోతాయని టీఎంసీ భయాందోళనలు సృష్టిస్తోందని, ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా నిలిపివేయబోమని స్పష్టం చేశారు. కేవలం తృణమూల్ నేతల అవినీతి, దోపిడీ దుకాణాలను మాత్రమే మూసివేస్తామని అన్నారు.తాము అధికారంలోకి వస్తే, కొత్త ముఖ్యమంత్రి నేతృత్వంలోని తొలి కేబినెట్ సమావేశంలోనే రాష్ట్రంలో ఆయుష్మాన్ భారత్ పథకం అమలుకు తీర్మానం చేస్తామని మోదీ ప్రకటించారు. ఇన్నాళ్లూ ఈ పథకాన్ని అమలు చేయకుండా తృణమూల్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు అన్యాయం చేసిందని, బీజేపీ ప్రభుత్వంతో ఆ రోజులు ముగిసిపోతాయని తెలిపారు.చొరబాటుదారులు, వారికి సహకరించిన వారిపై కఠిన చర్యలు అంతేగాక కొత్త ప్రభుత్వం చొరబాటుదారులపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా, వారికి నకిలీ గుర్తింపు పత్రాలు సృష్టించి ఇక్కడ స్థిరపడటానికి సహాయం చేసిన వారిని కూడా వదిలిపెట్టబోమని మోదీ హెచ్చరించారు. కాగా, పశ్చిమ బెంగాల్‌లో ఏప్రిల్ 23, 29 తేదీల్లో రెండు దశల అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా, మే 4న ఫలితాలు వెలువడనున్నాయి.

## బీసీ మహిళల ఉప కోటా కోసం ఢిల్లీని గడగడలాడిస్తాం: కల్వకుంట్ల కవిత

(మొదటి పేజీ తరువాయి)

పాల్గొన్న ఆమె, మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళలకు స్థానం కల్పించకపోవడంపై కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. బీసీ మహిళలకు ఉప కోటా ఇవ్వకపోవడం అంటే పాలకులకు ఆ వర్గాల పట్ల గౌరవం లేదని అర్థమని, కేంద్రం వెన్నులో వణుకు పుట్టేలా మరోసారి పూలే పుట్టారా అన్నట్లుగా జాగృతి ఆధ్వర్యంలో ఉద్ధృత పోరాటం చేస్తామని ఆమె హెచ్చరించారు.పార్లమెంట్‌లో ఈ నెల 16 నుంచి 18వ తేదీ వరకు మహిళా బిల్లుపై జరగనున్న చర్చా సమయంలో తాను స్వయంగా ఢిల్లీకి వెళ్లి వివిధ రాజకీయ పార్టీల నేతలను కలుస్తానని కవిత వెల్లడించారు. కేవలం మెజారిటీ ఉందన్న అహంకారంతో బీసీలకు అన్యాయం చేస్తూ బిల్లును ఆమోదిస్తే ఊరుకునేది లేదని తేల్చిచెప్పారు. మరోవైపు రాష్ట్రంలో పూలే విగ్రహ ఏర్పాటు విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న జాప్యాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. అసెంబ్లీ ప్రాంగణంలో పూలే విగ్రహం పెట్టాలని డిమాండ్ చేస్తే... ట్యాంక్ బండ్ వద్ద పెడతామని చెప్పి, ఇప్పటికీ పనులు పూర్తి చేయలేదని మండిపడ్డారు. కనీసం అంబేద్కర్ జయంతి నాటికైనా ఆ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్ల సమస్యలపై కూడా కవిత ఈ సందర్భంగా గళమెత్తారు. వారి క్రమబద్ధీకరణ కోసం జరుగుతున్న పోరాటానికి జాగృతి పూర్తి మద్దతు ఇస్తుందని, కొత్తగూడెంలో జరుగుతున్న ఆందోళనల్లో తమ నాయకులు పాల్గొంటారని ప్రకటించారు. గతంలో ఆర్టిజన్ల వేతనాలు పెంచడంలో జాగృతి కీలక పాత్ర పోషించిందని గుర్తు చేస్తూ, ఇప్పుడు వారిపై ప్రభుత్వం చర్యలకు దిగాలని చూడటం సరికాదన్నారు. పూలే చూపిన సామాజిక న్యాయం బాటలో నడుస్తూ అణగారిన వర్గాల హక్కుల కోసం అహర్నిశలు శ్రమించడమే ఆయనకు ఇచ్చే అసలైన నివాళి అని ఆమె కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## మద్యం తాగి దొరికితే జరిమానా వేయండి కానీ వాహనాన్ని లాక్కోవద్దు: పోలీసులకు హైకోర్టు కీలక ఆదేశాలు

(మొదటి పేజీ తరువాయి)

పెట్టకూడదు. మద్యం తాగి దొరికిన సాకుతో వాహనాన్ని స్వాధీనం చేసుకునే అధికారం పోలీసులకు లేదని హైకోర్టు పునరుద్ఘాటించింది.

పోలీసుల తీరుపై చురకలు

చాలా సందర్భాల్లో పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ సమయంలో వాహనాలను సీజ్ చేసి స్టేషన్లకు తరలిస్తుంటారు. దీనివల్ల నెలల తరబడి వాహనాలు ఎండకు ఎండి, వానకు తడిసి పాడవుతున్నాయని కోర్టు ఆవేదన వ్యక్తం చేసింది. ఇది సామాన్య ప్రజల ఆస్తి హక్కును భంగం కలిగించడమేనని అభిప్రాయపడింది. చట్టాన్ని అమలు చేసే క్రమంలో పౌరులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదని జస్టిస్ వేణుగోపాల్ పోలీసులకు హితబోధ చేశారు.

గత ఆదేశాల అమలుపై సీరియస్

నిజానికి తెలంగాణ హైకోర్టు ఈ తరహా ఆదేశాలను గతంలోనే జారీ చేసింది. అయినప్పటికీ క్షేత్రస్థాయిలో ట్రాఫిక్ పోలీసులు ఇప్పటికీ వాహనాలను స్వాధీనం చేసుకుంటూనే ఉన్నారు. ఈ నేపథ్యంలోనే తాజా తీర్పు ద్వారా పోలీసు యంత్రాంగానికి కోర్టు మరోసారి గట్టి హెచ్చరికలు జారీ చేసింది. పాత నిబంధనలనే కచ్చితంగా అమలు చేయాలని డీజీపీకి, ట్రాఫిక్ కమీషనర్లకు ఆదేశాలు వెళ్లాయి.

వాహనదారులు గమనించాల్సిన విషయం




ఈ తీర్పు అంటే మద్యం తాగి వాహనం నడపమని అర్థం కాదు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరికితే చట్టప్రకారం భారీ జరిమానా, అవసరమైతే జైలు శిక్ష కూడా పడవచ్చు. కోర్టు కేవలం "వాహనం సీజ్ చేయడం" అనే ప్రక్రియను మాత్రమే తప్పుబట్టింది. ఒకవేళ ఏ అధికారి అయినా చట్టవిరుద్ధంగా మీ వాహనాన్ని స్వాధీనం చేసుకుంటే మీరు ఈ హైకోర్టు తీర్పును కోట్ చేస్తూ మీ హక్కులను కాపాడుకోవచ్చు.మొత్తానికి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పారదర్శకత ఉండాలని, పోలీసుల వైఖరిలో మార్పు రావాలని హైకోర్టు ఇచ్చిన ఈ తీర్పు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

# రేవంత్ రెడ్డి చరిత్రహీనుడిగా మిగిలిపోతారు: కేటీఆర్



తెలంగాణ సమాజాన్ని మోసం చేస్తూ, తన కుటుంబ సభ్యులు, అనుచరుల కోసం పేద ప్రజల భూములను అరాచకంగా లాక్కుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర చరిత్రలో ఒక చరిత్రహీనుడిగా మిగిలిపోతారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు త్వరలోనే బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు. ఇబ్రహీంపట్నంలో నిర్వహించిన బీఆర్ఎస్ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న కేటీఆర్... ఇబ్రహీంపట్నం, క్యాతనపల్లి మున్సిపాలిటీల్లో గులాబీ జెండా ఎగరడం న్యాయానికి దక్కిన విజయమని పేర్కొన్నారు. మెజారిటీ కౌన్సిలర్లు బీఆర్ఎస్ వైపు ఉన్నప్పటికీ, అక్రమంగా చైర్మన్ పదవులను దక్కించుకోవాలని కాంగ్రెస్ చేసిన ప్రయత్నాలు సాగలేదని అన్నారు.ముఖ్యంగా 'ఫోర్త్ సిటీ', 'ఫ్యూచర్ సిటీ' పేరుతో రేవంత్ రెడ్డి భారీ భూ దందాకు తెరలేపారని కేటీఆర్ ఆరోపించారు. ఎన్నికలకు ముందు ఫార్మా సిటీ భూములను రైతులకు తిరిగి ఇచ్చేస్తామని నమ్మబలికి ఓట్లు వేయించుకున్న కాంగ్రెస్ నేతలు, ఇప్పుడు అదే భూముల్లో కొత్త నగరాల పేరుతో నాటకాలు ఆడుతున్నారని మండిపడ్డారు. భట్టి విక్రమార్క, సీతక్క వంటి నేతలు పాదయాత్రలు చేసి ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, ఇప్పుడు అదనంగా మరో 16,000 ఎకరాలను సేకరించాలని చూడటం వెనుక రేవంత్ రెడ్డి సోదరులు, అనుచరుల ఆర్థిక ప్రయోజనాలు ఉన్నాయని విమర్శించారు. ఉన్న సిటీలో దోమల నివారణ కూడా చేయలేని ప్రభుత్వం, ఫ్యూచరే లేని నాయకుడు ఫ్యూచర్ సిటీ కడతామంటే ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు.ఇక నిషేధిత భూముల జాబితాను (22ఏ) అడ్డం పెట్టుకుని రాష్ట్రంలో పెద్ద ఎత్తున సెటిల్మెంట్లు జరుగుతున్నాయని కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. 16 లక్షల ఎకరాలుగా ఉన్న నిషేధిత భూముల సంఖ్యను ఏకంగా కోటి ఎకరాలకు పెంచి, భూ యజమానులను బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని మండిపడ్డారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ పెద్దలు కలెక్టర్లకు ఫోన్లు చేస్తూ భూ దందాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇబ్రహీంపట్నంలో స్థానిక ఎమ్మెల్యే అరాచకాలు పెచ్చుమీరాయని, హోటళ్లు, బార్ల నుంచి వసూళ్లకు పాల్పడుతున్నారని విమర్శించారు. అక్రమ కేసులకు భయపడకుండా నిలబడిన కార్యకర్తలకు అండగా ఉంటామని, నిబంధనలు అతిక్రమించి కాంగ్రెస్‌కు వత్తాసు పలికే అధికారులను భవిష్యత్తులో వదిలిపెట్టే ప్రసక్తి లేదని కేటీఆర్ స్పష్టం చేశారు.

## అమీన్‌పూర్‌లో హైడ్రా అత్యంత భారీ ఆపరేషన్... రూ.15 వేల కోట్ల విలువైన భూమికి రక్షణ

సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లో హైడ్రా అత్యంత భారీ ఆపరేషన్ చేపట్టింది. శనివారం నాడు హైడ్రా, రెవెన్యూ, మున్సిపల్, పోలీస్ శాఖలు సంయుక్తంగా నిర్వహించిన ఈ మెగా ఆపరేషన్‌లో సుమారు 861 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్నాయి. దీని మార్కెట్ విలువ రూ.15,000 కోట్లకు పైగా ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. భారీ పోలీస్ బందోబస్తు నడుమ ఈ భూమికి రక్షణగా ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు.ఈ ఆపరేషన్‌లో భాగంగా, భూకబ్జాదారుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎం.ఏ. ముఖీం నిర్మించిన అక్రమ కట్టడాలను అధికారులు పూర్తిగా నేలమట్టం చేశారు. ఇందులో 40 ఎకరాల్లో నిర్మించిన విలాసవంతమైన గెస్ట్ హౌస్, ఫామ్‌హౌస్‌తో పాటు, అతని సోదరుడు ఎం.ఏ. అజీం 2.20 ఎకరాల్లో కట్టిన 6 అంతస్తుల అపార్ట్‌మెంట్‌ను కూడా కూల్చివేశారు. స్విమ్మింగ్ పూల్, పశువుల పాకలు, గుర్రాల కోసం నిర్మించిన షెడ్లను సైతం తొలగించారు. అయితే, ఇప్పటికే ఇళ్లు నిర్మించుకున్న పేదలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు మైకుల ద్వారా ప్రకటించడంతో స్థానిక ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ప్రభుత్వ చర్యతో, ఏళ్లుగా న్యాయపోరాటం చేస్తున్న పాత లేఅవుట్ల యజమానులు ఆనందం వ్యక్తం చేస్తూ బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు.అమీన్‌పూర్ మండలం ఈలాపూర్ గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 1 నుంచి 220 వరకు ఉన్న 1,263 ఎకరాల భూమి నిజాం పాలకులకు చెందినదిగా రికార్డుల్లో ఉంది. విలీన ప్రక్రియ తర్వాత ఇది ప్రభుత్వ భూమిగా మారింది. ఈ భూమిలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదని 1998లోనే హైకోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చింది. అనంతరం 2003లో హైకోర్టు డివిజన్ బెంచ్ కూడా ఈ భూమి



ప్రభుత్వానిదేనని తేల్చిచెప్పింది.అయినప్పటికీ, కోర్టు ఆదేశాలను ఏమాత్రం లెక్కచేయకుండా ముఖీం 2006లో ఇక్కడ భారీ నిర్మాణాలు చేపట్టారు. అంతేకాకుండా, స్థానిక ప్రజాప్రతినిధులతో సంబంధాలు కొనసాగిస్తూ ఈ భూమిలో ఇష్టానుసారంగా అమ్మకాలు జరుపుతూ వందల కోట్లు దండుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. చట్టాలను, అధికారులను లెక్కచేయకుండా సాగిస్తున్న ముఖీం అక్రమాలకు తాజా ఆపరేషన్‌తో ప్రభుత్వం అడ్డుకట్ట వేసింది. మొత్తం 1,263 ఎకరాల్లో ఇప్పటికే నిర్మాణాలు జరిగిన ప్రాంతాన్ని మినహాయించి, ఖాళీగా ఉన్న 861 ఎకరాల భూమిని పూర్తిగా తన అధీనంలోకి తీసుకుని ఫెన్సింగ్ ఏర్పాటు చేసింది.


మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం
ఏప్రిల్ | ఆదివారం | 12 | 2026



# యూపీఐ లావాదేవీల్లో ఆర్బీఐ కొత్త నిబంధనలు!

**మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 11**

నగదు రహిత చెల్లింపుల తో పాటు నేరాలు అధికమ వుతున్న మోసగాళ్లకు కళ్లెం వేసేలా వినియోగదారుల ఖాతాలకు మరింత పటిష్ట మైన భద్రత కలిగించేలా ఆన్లైన్ చెల్లింపుల్లో భద్రత ప్రమాణాలు మోసాల నియంత్రణ పేరిట సమగ్ర ముసాయిదా చర్చ పత్రాన్ని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విడుదల చేసింది.. ముఖ్యంగా చెల్లింపులపై ఖాతాదారు లకు పూర్తి నియంత్రణ కల్పించేలా రూపొందించిన ఈ ప్రతిపాదనలపై ప్రజలు, సంబంధిత వర్గాలు మే 8వ తేదీలోపు అభిప్రాయాలు తెలియజేయవచ్చు.. అని ఆర్బిఐ కోరింది.. అయితే, ఇదే సమయంలో సైబర్ నేరాలు, డిజిటల్ చెల్లింపుల స్కామ్స్ సైతం భారీగా పెరిగాయి. గడిచిన ఐదేళ్లలోనే డిజిటల్ మోసా లు 10 రెట్లు పెరిగి 28 లక్షలకు చేరుకోవడం ఆందోళన కలిగిస్తోంది. ఈ క్రమంలో డిజిటల్ మోసా లు, స్కామ్స్ని అరికట్టేం దుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కఠిన చర్యలను ప్రతి పాదించింది. యూపీఐతో పాటు..ఇతర ఆన్లైన్ ట్రాన్సాక్షన్ల విధా నంలో కీలక మార్పులు చేసేందుకు సిద్ధమైంది. దీంతో పొరపాటున లేదా మోసపూరితంగా డబ్బులు ఇతరుల ఖాతాల్లోకి బదిలీ అయినట్లు గుర్తిస్తే వెనక్కి తీసుకునేందుకు అవకాశం లభించనుంది.రూ.10 వేలు దాటితే గంట ఆల స్యం ప్రస్తుతం ఎవరికైనా యూపీఐ లేదా ఇతర డిజిటల్ ఛానళ్ల ద్వారా డబ్బులు పంపిస్తే క్షణాల వ్యవధిలోనే వారి ఖాతాలో కి ఆ డబ్బులు జమ అవుతుంటాయి. దీంతో సైబర్ మోసాలతో వేలాది మంది మోసపోతున్నారు. తమ డబ్బును తిరిగి పొందలేకపోతున్నారు.ఈ క్రమంలోనే ఆర్బీఐ కొత్త ప్రతిపాదనలు తీసుకొచ్చిం ది. రూ.10,000 మించి పంపించినప్పుడు ఖాతా నుంచి ఖాతాకు జరిగే బదిలీలపై ఒక గంట ఆలస్యం విధించనున్నారు. అంటే మీరు పంపించే డబ్బు వెంటనే మీ ఖాతా నుంచి కట్ అయి అవతలి వ్యక్తికి అందదు. ఆ సమ యంలో కస్టమర్ ఖాతా నుంచి తాత్కాలికంగా డెబిట్ అవుతుంది. ఒక వేళ పొరపాటున లేదా మోసపూరితంగా డబ్బు కట్




అయినట్లు తెలిస్తే ఆ గంట లోపు ట్రాన్సాక్షన్ రద్దు చేసుకునేందుకు అవకాశం లభించనుంది. పెద్ద మొత్తంలో జరిగే లావాదేవీలకే ఈ కొత్త రూల్స్ తీసుకురానున్నా రు.సీనియర్ సిటిజన్లకు అదనపు భద్రత సీనియర్ సిటిజన్లు, దివ్యాంగుల భద్రత కోసం రిజర్వ్ బ్యాంక్ కొత్త నిబంధన తీసుకురానుంది. 70 ఏళ్ల వయసు దాటిన వారు రూ.50 వేలకు మించి డబ్బులు పంపించినప్పు డు ట్రస్టెడ్ పర్సన్ ఆమోదాన్ని తప్పనిసరి చేయాలని చూస్తున్నారు. దీని ప్రాకంర వృద్ధులు పెద్ద మొత్తంలో డబ్బులు పంపితే వారి నామినీకి లేదా బంధువులకు ఒక హెచ్చరిక వెళ్తుంది. వారు ఆమోదిస్తేనే ఈ పేమెంట్ పూర్తవుతుంది. సైబర్ నేరాళ్ల ఎక్కువగా వయసు మళ్లినవారు, దివ్యాంగులు ఉండడంతో ఈ మేరకు అదనపు భద్రతా వ్యవస్థను తీసుకు రావాలని యోచిస్తున్నారు. అలాగే ఈ ఫీచర్ అవసరం లేదనుకునే వృద్ధులకు సైతం ఆప్షన్ ఇవ్వనున్నారు.

# హెచ్ఐవీ రాకున్నా.. సూటిపోటి మాటలు చంపాయి

**మార్చి 11న బలవంతంగా రక్తం ఎక్కించిన యువకుడు...**
**సోషల్ మీడియాలో ప్రచారం...తీవ్ర మనోవేదనకు గురైన యువతి**
**సూసైడ్ నోట్ రాసి, సెల్ఫీ వీడియో తీసుకొని బలవన్మరణం..**

**మన దునియా హైదరాబాద్: ఏప్రిల్ 11ఘట్కేసర్:**

ప్రేమించిన వ్యక్తితో కలిసి బతకాలనుకుంది. అతడికి హెచ్ఐవీ ఉన్నట్లు తెలియడంతో ఇంట్లో పెళ్లికి నిరాకరించారు. భరించలేని అతడు కక్షగట్టి ప్రేమించిన అమ్మాయికి తన రక్తాన్ని ఎక్కించాడు. ఈ ఘటనతో ఆమె తీవ్ర మనస్తాపానికి గురైంది. హెచ్ఐవీ సోకనప్పటికీ సూటిపోటి మాటలతో కలత చెంది నెలరోజుల తరువాత ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా పోచారం ఐటీకారిడార్ ఠాణా పరిధిలో శుక్రవారం జరిగిన ఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. జనగామ జిల్లాకు చెందిన మనోహర్(26) కుటుంబం పాతికేళ్ల క్రితం నగరానికి వచ్చి ఘట్కేసర్ మండలం అన్నోజిగూడ రాజీవ్ గృహకల్ప కాలనీలో ఉంటోంది. యువకుడు ట్రాన్స్పోర్ట్ సూపర్వైజర్. అతని తల్లిదండ్రులకు హెచ్ఐవీ ఉంది. తండ్రి కొన్నేళ్ల క్రితం మరణించాడు. అతను తమ ఇంటికి సమీపంలో ఉంటున్న మరదలు రమణి(24)ని ఇష్టపడ్డాడు. పెద్దలు సమ్మతించటంతో ప్రేమగా మెలిగారు.వివాహానికి సిద్ధమయ్యే సమయంలో మనోహర్కు యువతి తండ్రి రక్తపరీక్షలు చేయించగా హెచ్ఐవీ ఉన్నట్లు తేలింది. దీంతో వివాహం రద్దు చేసుకున్నారు. చిన్ననాటి నుంచి ప్రేమించిన యువతి.. దూరం కావటంతో భరించలేకపోయాడు. ఆమెకూ హెచ్ఐవీ పాజిటివ్ ఉంటే తనతోనే వివాహం చేస్తారని క్రూరంగా ఆలోచించాడు. మార్చి 11న సిరంజీ కొని తన రక్తాన్ని ఎక్కించాడు. తర్వాత యువతి ఇంటికి వెళ్లి ఆమెకు బలవంతంగా అదేరక్తం ఎక్కించి పారిపోయాడు. బాధితురాలు విషయం రహస్యంగా ఉంచింది. కొద్దిరోజుల తరువాత ఆమెకు జ్వరం రావడంతో ఆసుపత్రికి తీసుకెళ్లినపుడు విషయం బయటపడింది. వైద్యపరీక్షలో యువతికి హెచ్ఐవీ సోకలేదని తేలింది. బాధితురాలి తండ్రి ఫిర్యాదుతో పోలీసులు గతనెల 14న నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. ప్రస్తుతం నిందితుడు




జైలులో ఉన్నాడు.

**మనోవేదనతో కుమిలిపోయి..**

శుక్రవారం ఆమె నానమ్మ ఇంటికి వెళ్లి.. సెల్ఫీ వీడియోలో 'మమ్మీ డాడీ..

నాకు బతకాలని లేదు. సోషల్ మీడియాలో వైరల్ చేసి నా జీవితం నాశనం చేశారు. నేను చేయని తప్పుకు నన్ను బలిచేశారు. నా క్యారెక్టరే నా రెస్పెక్ట్.నిజానిజాలు తెలుసుకోకుండా ఓ అమ్మాయిని సోషల్ మీడియాలో ఇలా ట్రోల్ చేయడం కరెక్ట్ కాదు' అని ఆవేదన వ్యక్తం చేసింది. 'అమ్మా నాన్న నన్ను క్షమించండి. నాకు బతకాలని లేదు. మరో జన్మంటూ ఉంటే మీ కడుపునే పుడతాను.చెల్లి, తమ్ముడు.. అమ్మానాన్నలను జాగ్రత్తగా చూసుకోవాలి' అని సూసైడ్ నోట్ రాసింది. అనంతరం ఫ్యాన్కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. గమనించిన కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. యువతిని ఘట్కేసర్లోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

# పోలీసులకు తెలంగాణ డీజీపీ స్ట్రాంగ్ వార్నింగ్..

**హోంగార్డ్స్ నుంచి ఐపీఎస్ల వరకు కఠిన ఆదేశాలు**
**యూనిఫామ్, అవినీతి రెండూ కలిసి ఉండలేవు..**

**మన దునియా,హైదరాబాద్: ఏప్రిల్ 11**

ఒంటిపై ఖాకీ డ్రెస్ ఉన్నప్పుడు.. మనసులో అవినీతి ఆలోచనకు చోటు ఉండకూడదు. శాంతి భద్రతలు కాపాడాల్సిన వారే అక్రమ సంపాదనకు అలవాటు పడితే, వ్యవస్థకు అంతకంటే చేటు మరొకటి లేదు. బాధ్యత మరవకండి..! దారి తప్పకండి..! కొరడాతో ఎసిబి సిద్ధంగా ఉంది అంటూ... డిపార్ట్మెంట్కు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు పోలీస్ బాస్ శివధర్ రెడ్డి. యూనిఫామ్, అవినీతి రెండూ కలిసి ఉండలేవు..! ఒంటిపై ఖాకీ డ్రెస్ ఉన్నప్పుడు.. మనసులో అవినీతి ఆలోచనకు చోటు ఉండకూడదు. శాంతి భద్రతలు కాపాడాల్సిన వారే అక్రమ సంపాదనకు అలవాటు పడితే, వ్యవస్థకు అంతకంటే చేటు మరొకటి లేదు. బాధ్యత మరవకండి..! దారి తప్పకండి..! కొరడాతో ఏసిబిసిద్ధంగా ఉంది అంటూడ డిపార్ట్మెంట్కు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు పోలీస్ బాస్ శివధర్ రెడ్డి. ఈ మధ్య వరుస దాడుల్లో పోలీసు సిబ్బంది ఏ సి బి కి పట్టుడుతున్నారు. ఈ ఘటనలు పోలీస్ శాఖ ప్రతిష్టను మంటగలిపేలా ఉండటంతో డీజీపీ తీవ్రంగా స్పందించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడాల్సిన పోలీసులు అక్రమ సంపాదనకు అలవాటు పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరికలు చేశారు. హోమ్ గార్డ్ నుండి ఐపీఎస్ వరకు అందరూ బాధ్యతతో పని చేయాలని డిజిపి శివధర్ రెడ్డి సూచించారు. నిజాయితీతో విధులు నిర్వహించాలని గానీ.. దారితప్పి లంచం తీసుకుంటే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. ఫెయిర్, ఫర్మ్, ఫ్రెండ్లీ, ప్రొఫెషనల్.. ఇదే పోలీసుల లక్ష్యమంటూ సిబ్బందికి గుర్తుచేశారు.






:గవిచర్ల గ్రామశీ లో సంగెం ూ× వంశీ కృష్ణ గారి ఆదేశాల మేరకు రోడ్లకు ఇరువైపులా ఉన్న రోడ్డు మీదికి వచ్చిన చెట్లను గ్రామ అభివృద్ధి లో భాగంగా గవిచర్ల నుండి సంగం కి వెళ్లే మార్గంలో రోడ్డు పైకి వచ్చిన కొమ్మలను జీజదీ సహాయం తో తొలిగిస్తున్న గ్రామ సర్పంచ్ భాషిపాక సదయ్య

**సంగెం, ఏప్రిల్ 11( మన దునియా )**

# జగిత్యాల జిల్లాలో ఈనెల 20న మాజీ సీఎం కేసీఆర్ బహిరంగ సభ!

**మన దునియా,జగిత్యాల జిల్లా: ఏప్రిల్ 11**




జగిత్యాల జిల్లాలో బిఆర్ ఎస్ పార్టీ భారీ బహిరంగ సభ నిర్వహిం చేందుకు సిద్ధమైంది, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి టి. జీవన్రెడ్డి,ఈనెల 20న బీఆర్ఎస్ అధినేత కేసీ ఆర్, సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరనున్నారని మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్,ఎల్ రమణ, వెల్లడించారు. ఈనెల 20న సాయంత్రం 5 గంటలకు జగిత్యాలలో నిర్వహించే బహిరంగ సభకు మాజీ సీఎం కేసీఆర్, హాజరవుతుండగా నాయకులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు.గురువారం ఎర్రవల్లి లోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రంలో కేసీఆర్తో జీవన్రెడ్డి, భేటీ అయిన సంగతి పాఠకులకు తెలిసింది,జిల్లా కేంద్రంలోని ఎస్.కె.ఎన్ .ఆర్, డిగ్రీ కాలేజ్ గ్రౌండ్,మోతే రోడ్డు, ఇతర కాలేజీ ప్రాంగణాల ను నాయకులు పరిశీలిం చారు. బీఆర్ఎస్ ప్లీనరీ సభకు ముందే జగిత్యాల లో నిర్వహించే భారీ బహిరంగ సభలో భారీగా చేరికలు ఉంటాయని తెలిపారు. రాష్ట్రంలో రైతు సమస్యల తో ప్రజా సమస్యలపై బహి రంగ సభ నిర్వహించబోతు న్నామని వెల్లడించారు. కేసీఆర్ తో కలిసి పని చేయడానికి జీవన్ రెడ్డి,ముందుకు రావడం సంతోషమని వివరించారు. కేసీఆర్ ప్రజాక్షేత్రంలోకి రాబోతున్నారని, ప్రజా సమస్యలపై ఇకపై నిరంతరం పోరాటం చేస్తామని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు విద్యాసాగర్ రావు,కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, ఎమ్మెల్సీఎల్ రమణ,బాపు రెడ్డి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# సింగర్ మంగ్లీ సోదరుడు శివ పై కేసు నమోదు!

**మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 21**

తెలుగు రాష్ట్రాల్లో తెలంగాణ ఫోక్ సాంగ్స్ తో విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది, సింగర్ మంగ్లీ తాజాగా సింగర్ మంగ్లీ పై కేసు నమోదైంది. ఆమెతో పాటు తన సోదరుడు శివపై సైతం పంజాగుట్ట పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినట్లు సమాచారం. మంగ్లీ తనను మోసం చేసిందని.. ఆమె వల్ల తనకు ప్రాణహాని ఉందని ఓ న్యాయవాది ఆరోపించా రు. అతడి ఫిర్యాదు మేరకు పోలీసులు మంగ్లీ, ఆమె సోదరుడితోపాటు మరో ముగ్గురిపై బీఎన్ఎస్ సెక్షన్ 351 (2), 352 కింద కేసు నమోదు చేశారు.పోలీసుల సమాచారం ప్రకారం.. మంగ్లీ, ఆమె సోదరుడు శివ, మరికొంత మంది కలిసి సుమారు 100 మంది నుంచి భారీగా నిధులు వసూలు చేశారని.. వ్యాపారంలో పెట్టుబడులు పెడితే అధిక లాభాలు ఇస్తామని నమ్మిం చి ఈ డబ్బు తీసుకున్నట్లు ఆరోపించారు. అయితే కాలం గడుస్తున్నప్పటికీ లాభాలు ఇవ్వకపోగా.. అసలు డబ్బు తిరిగి ఇవ్వలేదని బాధితుడు ఆరోపించారు. న్యాయమూర్తి సుబ్బా రావు,తన ఫిర్యాదులో తనకు ఫోన్ చేసి మంగ్లీ, ఆమె సోదరుడు శివ బెదిరింపులకు పాల్పడినట్టు పంజాగుట్ట పిఎస్ లో ఫిర్యాదు చేశాడు.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

# బైక్ స్కిడ్ అయి యువకుడికి తీవ్ర గాయాలు

**హాస్పిటల్ లో కనబడని డాక్టర్లు**

**డాక్టర్ లేక పేషంట్ అవస్థలు**

**మన దునియా,మహబూబాబాద్ జిల్లా:కొత్తగూడ:ఏప్రిల్ 11**



మహబూబాబాద్ జిల్లా: కొత్తగూడ మండలంలో అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. సకాలంలో వైద్యం అందకపోవడంతో బాధితుడి పరిస్థితి విషమంగా మారినట్లు సమాచారం. కొత్తగూడ మండలంలోని చక్రాల తండ గ్రామానికి చెందిన మాలోతు శ్రీను (30) అనే యువకుడు ఎంచగూడెంలో తన పని ముగించుకుని, శుక్రవారం రాత్రి సుమారు 11 గంటల సమయంలో బైక్‌పై ఇంటికి బయలుదేరారు. మార్గమధ్యలో కంకర్ రోడ్డుపై బైక్ అదుపుతప్పి శ్రీను కిందపడిపోయారు. ఈ ప్రమాదంలో ఆయనకు శరీరమంతా తీవ్ర గాయాలయ్యాయి.రోడ్డుపై గాయాలతో పడి ఉన్న శ్రీనును గమనించిన ఓ... బాటసారి వెంటనే 108 అత్యవసర సేవలకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే 108 పైలట్ గోవర్ధన్, ఈఎంటీ మహేందర్ ఘటనా స్థలానికి చేరుకుని, బాధితుడికి ప్రాథమిక చికిత్స అందించి స్థానిక కొత్తగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ నైట్ డ్యూటీ డాక్టర్ అందుబాటులో లేకపోవడం గమనార్హం. అత్యవసర సమయంలో వైద్యులు లేకపోవడంతో బాధితుడి పరిస్థితి మరింత విషమించింది. చేసేదేమీ లేక 108 సిబ్బంది ఉన్నతాధికారుల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం బాధితుడిని నర్సంపేట ఆసుపత్రికి తరలించారు.మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రాత్రి వేళల్లో వైద్యులు అందుబాటులో ఉండాలని, ఇలాంటి అత్యవసర సమయాల్లో ప్రాణాలు పోకముందే చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# చదువుతోనే సామాజిక విముక్తి సాధ్యం: ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

- **పార్టీ కార్యాలయంలో ఘనంగా మహాత్మ జ్యోతిబా పూలే జయంతి వేడుకలు.!**

**మన దునియా,హైదరాబాద్, ఏప్రిల్ 11**



మహాత్మ జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలు తెలంగాణ రాజ్యాధికార పార్టీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పార్టీ అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మల్లన్న మాట్లాడుతూ.. భారతదేశంలో విద్యా విప్లవానికి నాంది పలికిన మహనీయుడు జ్యోతిబా పూలే అని కొనియాడారు. కుల వివక్షకు వ్యతిరేకంగా, అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం అజరామరమన్నారు. ముఖ్యంగా స్త్రీ విద్య కోసం పూలే దంపతులు పడిన శ్రమ నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. "చదువు లేకపోతే తెలివి నశిస్తుంది.. తెలివి లేకపోతే నీతి తప్పుతుంది" అన్న పూలే సూక్తిని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని ఆయన కోరారు. బహుజన బిడ్డలు విద్యావంతులై రాజ్యాధికారం దిశగా అడుగులు వేయడమే పూలేకు ఇచ్చే అసలైన నివాళి అని పిలుపునిచ్చారు. పూలే ఆశయాలను గ్రామగ్రామాన తీసుకెళ్లి, సామాజిక మార్పు కోసం తెలంగాణ రాజ్యాధికార పార్టీ నిరంతరం కృషి చేస్తుందని మల్లన్న స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబాపూలే 199వ జయంతి

**ఖానాపూర్ ఆర్సి మన దునియా ప్రతినిధి శరత్ ఏప్రిల్ 11**

మంచిర్యాల జిల్లా జన్నారం మండల సిపిఎం పార్టీ ఆఫీసులో జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించనైనది. కామ్రేడ్ కొండ గుడ్ల లింగన్న సిపిఎం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మాట్లాడినారు. సమాజంలో కుల వ్యవస్థ, అంటరానితనంపై పోరాటం చేసి, వెనుకబడిన,బడుగు బలహీన వర్గాలకు, హక్కులు మహిళలకు, విద్యా అవకాశము కల్పించిన గొప్ప సంఘసంస్కర్త, మానవతావాది మహాత్మ జ్యోతిరావు పూలే అని కొనియాడారు.పూలే జయంతి మనకు తంతు కాదు. పూలే ఎజెండాని, పూలే భావజాలాన్ని ప్రచారం చేసే సదవకాశం.! మనువాద గులాం గిరిని నిర్మూలిద్దాం పూలే ఆశించిన సమ సమాజ స్థాపనకు పాటుపడదాం జై పూలే!! జై భారత్!! అని నినదించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు సీనియర్ నాయకులు కూకట్ కారు బుచ్చయ్య, అంబటి లక్ష్మణ్, దాసండ్ల రాజన్న, ఎస్కే అబ్దుల్లా,గుడ్ల రాజన్న, వొడిపల్లి చంద్రన్న తదితరులు పాల్గొన్నారు.



# మాకెప్పుడు పదవులు?




**నామినేటెడ్ పోస్టుల కోసం నాయకుల వెయిటింగ్?**

**మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 11**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్ళు కావస్తుంది, మంచి ముహూర్తాలు, పండుగలు,గడువులు, అన్ని దాటిపోయాయి కానీ నామినేటెడ్ పోస్టుల భర్తీపై మాత్రం ప్రభుత్వం ముందడుగు వేయటం లేదు, త్వరలో పదవులు అంటూ... పీసీసీ చీఫ్ స్టేట్మెంట్ రిపీట్స్ చేసిన ఆలస్యం ఎందుకు అవుతుంది,అదిగో ఇదిగో అంటున్నారు. అంతలోనే వాయిదా వేస్తున్నారు. ఎందుకు పోస్ట్‌పోన్ చేస్తున్నారో అసలు పదవులు వస్తాయో ..లేదో కూడా అర్థంకాని పరిస్థితి తెలంగాణలో.... ఇంతకీ పదవుల పంపకాలు ఎక్కడ ఆగుతున్నా యి..ఎందుకు ఆపుతున్నా రు.. !? నామినేటెడ్ పదవులు ఆశించిన చాలా మంది నేతలు ఇప్పుడు నిర్వేదంలో ఉన్నారు. అదిగో ఇదిగో అని చెప్పడమే తప్పితే పదవులు వచ్చేది లేదు పోయేది లేదు అంటూ చెప్పుకుంటున్నారు. పార్టీ నాయకత్వం వారం పది రోజుల్లో అంటూ రెండేళ్లు వాయిదా వేసుకుంటూ వచ్చారు. ఇప్పటికీ పార్టీ నేతలు చెబుతున్న గడువు వారం.. పది రోజులు. జాబితా అంతా సిద్ధం చేసి నా ఎందుకు ఆగుతోందోడఎక్కడ ఆగుతోందో అంతుచిక్కని ప్రశ్నగా మారుతోంది.పార్టీ సమావేశాల్లోనే బహి రంగంగా సీఎం రేవంత్ రెడ్డిడనామినేటెడ్ పద వులు భర్తీ చేద్దాండపార్టీ నుంచి జాబితా పంపిం చండి అంటూ స్టేట్మెంట్ చేశారు. ఆ తర్వాత పార్టీ నాయకత్వం ఇన్చార్జిలను నియమించి జిల్లాల వారీ గా జాబితాలను కూడా సిద్ధం చేసింది. కానీ ఇప్పటికీ నామినేటెడ్ పోస్టుల భర్తీ పెండింగ్లోనే కొనసాగుతోంది. ఎందుకు..? ఏమిటి ? అనేది ఎవరికీ బోధపడ్డం లేదు. ఇటీవల పార్టీ కుల సంఘా లకు సంబంధించిన కార్పొరేషన్లను భర్తీ చేస్తామని చెప్పుకుంటూ వచ్చింది. 16 నుంచి 17 పోస్టులను భర్తీ చేస్తామం టూ స్పష్టం చేశారు. చెప్పి నెల గడిచినా అడుగు ముందుకు పడలేదు. ఇప్పుడు కొత్త గడువు.. వారం పది రోజులకు వచ్చింది. పదవులు ఇచ్చే ఆలోచన లేదా..? భర్తీ చేస్తే నాయకులకు నష్టమేంటని నేతలు విసుక్కునేదాకా సాగదీత వ్యవహారం వెళ్తోంది. నామినేటెడ్ పోస్టులు అనేక దశల్లో ఫిల్టర్ అవు తూ కొలిక్కి వస్తున్నాయి. సీఎం రేవంత్ రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, ఇన్చార్జి మీనాక్షి నటరాజన్..మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో చర్చించిన తర్వాత పేర్లు ఫైనల్ అవుతున్నాయని తెలుస్తోంది. రెండు, మూడు పర్యాయాలు వీళ్లంతా సమావేశం కూడా అయ్యారు. అయితే ఈ కమిటీలో సమన్వయం లేకపోవడం వల్లనే వాయిదా పడుతుందన్న చర్చ కూడా నడుస్తోంది. నిజంగానే నాయకుల మధ్య సమన్వయం ఉంటే ఇన్నాళ్లు ఇది వాయిదా పడుతూ వచ్చేది కాదు అనేది ఓపెన్ టాక్.ఇప్పటి వరకు 37 కార్పొరేషన్లకు చైర్మన్లను నియమించారు. ఆ కార్పొరేషన్లలో డైరెక్టర్లను భర్తీ చేసినా చాలామంది నాయకులు సంతోషపడేవారు. వాటిని కూడా భర్తీ చేయడం లేదు.. ఒకట్రెండు నెలల్లో ఆ కార్పొరేషన్ చైర్మన్ల పదవి కూడా ముగుస్తుంది. క్షేత్రస్థాయిలో క్యాడర్ కూడా కొంత అసంతృప్తితో కనపడుతోంది. పనులు అవ్వడం లేదన్న ఆగ్రహం తో వుంది. మరోవైపు నాయకులకేమో పదవులు రాక బీపీ రైజ్ అవుతోంది. ఎదురుచూసి..ఎదురుచూసిడవిసుగు చెందిన తర్వాత పదవి వచ్చినాడసదరు నాయకుల్లో ఆ జోష్ సగం సచ్చిపోయి ఉంటుంది. ఇప్పటికైనా నామినేటెడ్ పోస్టుల భర్తీ గందరగోళానికి పార్టీ నాయకత్వం ఎప్పుడు ఫుల్‌స్టాప్ పెడుతుందో చూడాలి మరి!

# ఎక్సైజ్ శాఖలో బదిలీల ప్రక్రియ పూర్తి..

**మన దునియా,హైదరాబాద్: ఏప్రిల్ 11**




326 మంది హెడ్ కానిస్టేబుళ్లు, 1586 మంది కానిస్టేబుళ్ల, 1912 మంది బదిలీలు..బదిలీల ఉత్తర్వులు జారీ. మూడు రోజుల్లో బదిలీ స్థానాల్లో విధుల్లో చేరాలని అదేశాలు.ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖలోని 326 మంది హెడ్ కానిస్టేబుళ్లు, 1586 మంది కానిస్టేబుళ్ల బదిలీల ప్రక్రియను ప్రభుత్వ అదేశాల మేరకు కమిషనర్ సి.హరికిరణ్ పూర్తి చేశారు.1912 మంది హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లకు శుక్రవారం బదిలీల ఉత్తర్వులను జారీ చేశారు. బదిలీ ఉత్తర్వులను అందుకున్న వారు మూడు రోజుల్లో బదిలీల స్థానాల్లో చేరాలని కమిషనర్ అదేశించారు.ప్రభుత్వ అదేశాల మేరకు ఈ నెల 4 తేదీ నుంచి 10 తేదీ వరకు హెడ్ కానిస్టేబుళ్ల, కానిస్టేబుళ్ల బదిలీల ప్రక్రియను పారదర్శకంగా ఎక్సైజ్ శాఖ పూర్తి చేశారు.

హెడ్ కానిస్టేబుళ్ల బదిలీలు..

జోన్ 1 కాళేశ్వరం పరిధిలో 27 మంది హెడ్ కానిస్టేబుళ్లు, జోన్ 2 బాసరలో 50 మంది, జోన్ 3 రాజన్నలో 37 మంది, జోన్ 4 భద్రాద్రిలో 47 మందికి, జోన్ 5 యాద్రాద్రిలో 27 మందికి, జోన్ 6 చార్మినార్లో 108 మందికి, జోన్ 7 జోగులాంబలో 30 మందికి బదిలీ ఉత్తర్వులను డిప్యూటి కమిషనర్లు జారీ చేశారు.మొత్తంగా 326 మంది హెడ్ కానిస్టేబుళ్లు బదిలీ ఉత్తర్వులు అందుకున్నారు.

కానిస్టేబుళ్ల బదిలీలు..

కంటిగుయస్ డిస్ట్రిక్స్ సీడి 1పెద్దపల్లి పరిధిలో 124 మంది కానిస్టేబుళ్లకు, సీడీ 2 నిజామాబాద్లో 201 మందికి, సీడీ 3 కరీంనగర్ లో 231 మందికి, సీడీ 4 వరంగల్లో 227 మందికి, సీడీ 5 నల్లగొండలో 140 మందికి, సీడీ 6 హైదరాబాద్లో 505 మందికి, సీడీ 7 మహబూబ్నగర్లో 148 మందికి సీడీ డీపీఈఓలు బదిలీ ఉత్తర్వులను కానిస్టేబుళ్లకు అందించారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖలో 1586 మంది కానిస్టేబుళ్లు బదిలీల ఉత్తర్వులను అందుకున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ సి హరికిరణ్ హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్ల బదిలీల మార్గదర్శకాలను రూపొందించారు. ఈ మార్గదర్శకాల మేరకు హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్ల బదిలీ ప్రక్రియను శుక్రవారం నాటికి పూర్తి చేశారు.31 జనవరి 2026 నాటికి 2 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసిన వారికీ,సీనియారిటీ ప్రామాణికంగా బదిలీల ప్రక్రియను చేపట్టారు.ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖలో 2018 జూన్లో హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్ల కు సాధారణ బదిలీలు జరిగాయి. దాదాపు ఎనిమిది సంవత్సరాల సుదీర్ఘ కాలం అనంతరం బదిలీల ప్రక్రియ మళ్లీ ఇప్పుడు జరిగింది. కమిషనర్ మార్గదర్శకాల మేరకు 1912 మంది హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్ల బదిలీలను పారదర్శకంగా, ప్రశాంతంగా ఎక్సైజ్ అధికారులు పూర్తి చేశారు. హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్ల బదిలీలతో ఎక్సైజ్ స్టేషన్లలో పరిపాలనతో మంచి ఫలితాలు అంది వస్తాయని ఎక్సైజ్ శాఖ భావిస్తుంది.బదిలీల ప్రక్రియను ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్లు, సూపరింటెండెంట్లు విజయవంతంగా పూర్తి చేసినందుకు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ సి హరికిరణ్ అభినందించారు

# ఐలాపూర్ భూకబ్జాపై హైకోర్టు స్టే లేదు: కమిషనర్ రంగనాథ్...

**మన దునియా,సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్,ఐలాపూర్:ఏప్రిల్ 11**

సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం ఐలాపూర్‌లో శనివారం జరిగిన హైడ్రా కూల్చివేతలపై కమిషనర్ రంగనాథ్ స్పందించారు. హైకోర్టు స్టే ఇచ్చిందన్న ప్రచారాన్ని ఆయన ఖండించారు. ముఖీమ్ అనే వ్యక్తి ప్రభుత్వ భూములను ఆక్రమించి 2006లో నిర్మించిన ఫాంహౌస్‌ను కేంద్రంగా చేసుకుని సుమారు 40 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేశాడని రంగనాథ్ వివరించారు. "ఐలాపూర్ అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై హైకోర్టు ఎలాంటి స్టే ఇవ్వలేదు. కోర్టు ఆదేశాలను ఉల్లంఘిస్తూ జరిగిన నిర్మాణాలను మాత్రమే మేము తొలగించాం. సామాజిక మాధ్యమాల్లో హైడ్రాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు" అని రంగనాథ్ స్పష్టం చేశారు. అక్రమంగా నిర్మించిన 6 అంతస్తుల భవనాన్ని భారీ పోలీస్ బందోబస్తు మధ్య కూల్చివేసినట్లు తెలిపారు.



# కామన్ పల్లిలో విషాదం:వృద్ధురాలు మృతి..ఆర్థికంగా అండగా నిలిచిన నేతకాని సంఘం!!





**ఖానాపూర్ ఆర్సి మన దునియా (ప్రతినిధి శరత్ )ఏప్రిల్:11.**

మంచిర్యాల జిల్లా జన్నారం మండలం కామన్ పల్లి గ్రామంలో శనివారం విషాదం నెలకొంది.గ్రామానికి చెందిన కామెర గంగన్న తల్లి కామెర గంగవ్వ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ,శనివారం ఉదయం తన నివాసంలో కన్నుమూశారు.గంగవ్వ మృతితో వారి కుటుంబంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి.విషయం తెలుసుకున్న స్థానిక కుల బాంధవులు,గ్రామస్తులు వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

**ముందుకు వచ్చిన నేతకాని సంఘం సభ్యులు:-**

పేదరికంలో ఉన్న గంగన్న కుటుంబాన్ని ఆదుకునేందుకు నేతకాని సంఘం సభ్యులు మానవత్వాన్ని చాటుకున్నారు.గంగవ్వ అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందించారు.నేతకాని సంఘం తరపున 5,000/- నగదును అందించారు.నేతకాని పోచమ్మ వాడ సభ్యులు మరో 5,000/- ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.మొత్తం 10,000/- ఆర్థిక సాయం అందించి,బాధిత కుటుంబానికి మేమున్నామంటూ భరోసా ఇచ్చారు.ఆపద సమయంలో స్పందించి సహాయం చేసిన సంఘం సభ్యులను గ్రామస్తులు అభినందించారు.ఈ కార్యక్రమంలో నేతకాని సంఘం అధ్యక్షులు గంధం చిన్నన్న,ఉపాధ్యక్షులు జునుగురు లచ్చన్న,క్యాషియర్ జునుగురు శ్రీనివాస్,సంఘం పెద్దలు దుర్గం రాజయ్య,జునుగురు రాజన్న,జునుగురు మహేష్,జునుగురు భూమన్న,జునుగురు లచ్చన్న,దుర్గం లక్ష్మణ్,దుర్గం రాజేందర్,జాడి రాజేష్,కామెర బక్కయ్య,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# భారీష్ పూజల పేరిట భారీ దోపిడీలు..





**ముఠాగా ఏర్పడి బెదిరించి వసూలు..**
**షాద్ నగర్ సీఎస్కే సంఘటనలో ఇద్దరి అరెస్ట్..**
**నిందితుల వివరాలు వెల్లడించిన ఏసీపీ లక్ష్మీనారాయణ..**
**నిందితుల నుంచి రూ.6 లక్షలు స్వాధీనం**

**మన దునియా,షాద్ నగర్:ఏప్రిల్ 11**

భారీష్ పూజల పేరిట అమాయక ప్రజలను ఉచ్చులోకి లాగి ఆ తర్వాత ముఠాగా వచ్చి వారిని నిలువు దోపిడీ చేసే ఒక ముఠాలోని ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. షాద్ నగర్ పట్టణంలోని సీఎస్కే విల్లా వద్ద ఇటీవల జరిగిన ఈ సంచలైన దోపిడీ సంఘటనకు సంబంధించి అసలు మోసాలను పోలీసులు వెలుగులోకి తెచ్చారు. ఈ కేసుకు సంబంధించిన ఇద్దరిని అరెస్టు చేయడమే కాకుండా, వారి నుంచి ఆరు లక్షల రూపాయలు స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఏసిపి లక్ష్మీనారాయణ శనివారం మీడియాకు వెల్లడించారు. వివరాలు ఇవి..

**జరిగిన కథ..**

ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల గ్రామానికి చెందిన మక్బూల్ భాష అనే వ్యక్తికి అతని మిత్రుడైన కృష్ణ ద్వారా హైదరాబాదుకు చెందిన కోటేశ్వరరావు అనే వ్యక్తి పరిచయమయ్యాడు. పది లక్షల రూపాయలతో షాద్ నగర్ కు వస్తే 30 లక్షల రూపాయలు ఇప్పిస్తామని నమ్మించాడు. ఎలా వస్తాయి అని ప్రశ్నిస్తే గురుస్వాములు తమకు వచ్చే డబ్బులను మూడింతలు చేసి ఇస్తారని చెప్పాడు. అది గుడ్డిగా నమ్మిన మక్బుల్ భాష ఈనెల రెండవ తేదీన 9 లక్షల రూపాయలను బ్యాగులో పెట్టుకొని షాద్ నగర్ కు వచ్చి బస్టాండ్ దగ్గర దిగి సదరు వ్యక్తులకు ఫోన్ చేశారు. అక్కడికి చేరుకున్న రామ్మోహన్, వేణు అనే వ్యక్తులు అతడిని కారులో పారడైస్ కాలనీకి తీసుకువెళ్లారు. వాళ్లు పెట్టిన లొకేషన్ వద్దకు చేరుకోగానే అక్కడికి బ్రహ్మయ్య అలియాస్ అన్నా రెడ్డి, రవి అలియాస్ మధు అనే వ్యక్తులు చేరుకున్నారు. అక్కడ నుంచి అతన్ని సీఎస్కే లో ఉన్న ఒక జిల్లాలో తీసుకెళ్లి కూర్చోబెట్టారు. అంతలోనే అక్కడికి ముసుగులో వచ్చిన నలుగురు వ్యక్తులు మక్బూల్ బాషాను బెదిరించి అతని వద్దనున్న తొమ్మిది లక్షల రూపాయల బ్యాగును లాక్కొని విల్లాకు బయట కొల్లం పెట్టి వెళ్లిపోయారు. స్థానికుల సహాయంతో అక్కడి నుంచి బయటపడ్డ భాష మరుసటి రోజు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ క్రమంలో టీసీపీ శిరీష, ఏసీపీ లక్ష్మీనారాయణ నేతృత్వంలో సీఐ సీతారాం పోలీసులతో విచారణ ప్రారంభించాడు.

**తెరదించారిలా..**

సీఎస్కే కాలనీలో విచారణ ప్రారంభించి, సీసీ కెమెరాల ద్వారా నిందితులను గుర్తించిన పోలీసులు ఈ కేసులో నిందితులుగా ఉన్న బ్రహ్మయ్య, మహేష్ లను అదుపులోకి తీసుకొని ప్రశ్నించడంతో అసలు విషయాలు తెలుగులోకి వచ్చాయి. మధు అనే వ్యక్తి నలుగురితో కలిసి ముఠాగా ఏర్పడి భారీష్ పూజలు అని అమాయక జనాలను నమ్మించి ఇలాంటి కార్యక్రమాలు చేస్తూ ఉంటాడని వెల్లడించారు. నిందితులు ఇద్దరిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు పంపారు. మిగతా వారి కోసం ప్రస్తుతం గాలిస్తున్నారు. నిందితుల నుంచి రూ. ఆరు లక్షలు స్వాధీనం చేసుకున్నారు. రూరల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, క్రైమ్ డిఎస్ఐ శివారెడ్డి, ఎస్సై శ్రీకాంత్ తో పాటు పోలీసు బృందం రవీందర్, కరుణాకర్, జాకీర్, రాజు, సంతోష్ లు ఈ కేసును చేదించడంలో కీలకంగా వ్యవహరించాలని ఏసీపీ వివరించారు. వారికి ఉన్నతాధికారుల ద్వారా రివార్డులు ఇప్పిస్తామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. నిందితుల నుంచి ఆరు లక్షల పాటు ఒక స్కోడా కారు, రెండు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నారు..

## ప్రజాదర్బారులో మంత్రి సీతక్క దృష్టికి చెరుకూరు నుండి ధర్మారం రోడ్డు సమస్య

**స్పందించి హామీ ఇచ్చిన సీతక్క**

**మన దునియా , వాజేడు,ఏప్రిల్:11**

10-04-2026 నా నూగురూ వెంకటాపురంలో ప్రజా దర్బారు మంత్రి సీతక్క నేరుగా ప్రజల సమస్యలను పరిష్కరిస్తారని తెలిసి ములుగు జిల్లా వాజేడు మండలం ధర్మవరం గ్రామ యువకులు ముత్యబోయిన మహేందర్ గౌరారం చంద్రశేఖర్ గగ్గూరి నాగేంద్రబాబు గార రాంబాబు మూడు గంటలకు వరకు వెంకటాపురం తాసిల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు మంత్రి సీతక్క రావడం ఆలస్యం కావడంతో ప్రజా దర్బార్ వచ్చిన ప్రజలందరూ తిరిగి ఇంటిదారి పట్టారు అయినా మన యువతులు పట్టు వదలని విక్రమార్కుడిగా మంత్రి సీతక్క రాత్రి 9 గంటల వరకు వచ్చిన తర్వాత చెరుకూరి నుండి ధర్మారం వరకు రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం చేయాలని తెలుపగా ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారికి రెండు కోట్ల రూపాయలు చెల్లించిన తర్వాత రోడ్డు విస్తరణ పనులు చేపట్టటం జరుగుతుందని తెలిపారు ములుగు జిల్లా కలెక్టర్ గారు ఈ రోడ్డుకు సంబంధించిన నివేదికను రెండు రోజుల్లో సమర్పించాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు ఈ రోడ్డు సమస్య పరిష్కారం అయ్యే విధంగా చర్యలు చేస్తానని కలెక్టర్ గారు హామీ ఇచ్చారు అదేవిధంగా ధర్మారం అయ్యే వారి పేట గ్రామపంచాయతీ భవనాలు అసంతృప్తిగా నిర్మించబడి ఉన్నాయి అని పూర్తి చేయాలని తెలుపగా త్వరగా పూర్తిచేసి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు



## భారతీయ జనతా పార్టీ శిక్షణ క్లాసులు



**మన దునియా ,వాజేడు , ఏప్రిల్11**

ములుగు జిల్లా వాజేడు మండలంలోని హరిత రిసార్ట్ చర్ల వెంకటాపురం వాజేడు మండలాలకు భారతీయ జనతా పార్టీ 10, 11, తేదీల నుండి శిక్షణ క్లాసులు ప్రారంభించారు ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షులు పెద్దిజగపతిబాబు అధ్యక్షనాలో భారతీయ జనతా పార్టీ శిక్షణ క్లాస్ లు ప్రారంభిచారు జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి కార్యకర్త క్రమశిక్షణలో పద్ధతులు పార్టీ అనుసరించిన పద్ధతి ప్రకారం నడుచుకోవాలని సూచించారు ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ పరిణామం మూడు దశలుగా ఉంటుంద ని మొదటి దశ 1951 నుండి 1977 భారతీయ జన సంఘ కాలం రెండవ దశ 1980 నుండి 2024 వరకు సంకీర్ణశకం జాతీయాంగికారం మూడవ దశ 1986 నుండి 1992 బిజెపి విస్తరణ 3 దశలో 2004 నుండి 2014 వరకు ప్రతిపక్షంలో పాత్ర బిజెపి నిర్మాత్మక ప్రతిపక్షంగా ప్రభుత్వానికి జవాబుదారీగా ఉంచింది 2014లో సంపూర్ణ మెజార్టీతో నరేంద్ర మోడీ నేతృత్వంలో నీ బీజేపీ 282సీట్లు గెలిచి సంపూర్ణ మెజార్టీ సాధించింది అని ఆయన తెలియజేశారు ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ కార్య విస్తరణ ప్రణాళిక గురించి డాక్టర్ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ పని స్థాయిని బట్టి మండలం జిల్లా రాష్ట్రం మొదలైన నిర్ణీత బృందం సమావేశంలో ప్రణాళికలను రూపొందించాలని భౌగోళిక ప్రాంతం సామాజిక సమీకరణ ఆధారంగా మీ పనిలో ఎక్కడ ఖాళీ ఉందో గుర్తుంచుకోవాలని జాతీయ స్థాయి నుండి బూత్ స్థాయి వరకు పార్టీ సంస్థాగత నిర్మాణంతో పాటు ఒక క్రమ పద్ధతిలో ప్రజల మద్దతు పొందగలరని ఆయన క్లుప్తంగా వివరించారు మండల సీనియర్ నాయకులు కందుల రామకృష్ణ ఈ కార్యక్రమం దగ్గరుండి పర్యవేక్షించారు వచ్చిన పార్టీ నాయకులకు మండల నాయకులకు కార్యకర్తలకు మహిళా కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అల్పాహారం భోజనం సమకూర్చారు ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు కందుల రామకిషోర్ చర్ల వెంకటాపురం మండల అధ్యక్షులు రామెల్ల రాజశేఖర్ రమేష్ ఏడ్జెర్లపల్లి సర్పంచ్ అట్టం మమత సాగి సీతారామరాజు బలరాం యాలం సుబ్బయ్య సాయి పెద్ద ఎత్తున కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు

## మత్తు పదార్థాలతో యువత జీవితం అంధకారం.

**మన దునియా,జోగులాంబ గద్వాల జిల్లా:ఏప్రిల్ 11**

డ్రగ్స్ మహమ్మారిని పారద్రోలేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, మత్తు పదార్థాలతో యువత జీవితం అంధకారం అవుతుందని అదనపు కలెక్టర్ నర్సింగరావు అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం నేపథ్యంలో నిర్వహిస్తున్న ఆరోగ్య వారోత్సవాల్లో భాగంగా ఆదివారం గద్వాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో మత్తు పదార్థాల నియంత్రణ బలోపేత దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా గద్వాల కృష్ణవేణి చౌరస్తా నుంచి అంబేద్కర్ చౌరస్తా మీదుగా ప్రభుత్వ ఆసుపత్రి వరకు ముఖ్య అతిథులు, వైద్యాధికారులు, విద్యార్థులతో కలిసి డ్రగ్స్ వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా గద్వాల ప్రభుత్వ ఆసుపత్రిలో మత్తు ప్రభావితుల చికిత్స విభాగం, అడిక్షన్ ట్రీట్మెంట్ ఫెసిలిటీ సెంటర్ ను గద్వాల పురపాలక చైర్మన్ తుమ్మల జయలక్ష్మి, అదనపు కలెక్టర్ నర్సింగరావు, డిఎస్పీ మొగులయ్య చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కేంద్రంలో మత్తు పదార్థాలకు బానిసైన వారికి మానసిక వైద్య నిపుణుల ద్వారా చికిత్స, కౌన్సిలింగ్ మరియు ఉచిత మందులు అందించబడతాయని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఇందిర తెలిపారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అదనపు కలెక్టర్ నర్సింగరావు మాట్లాడుతూ మత్తు పదార్థాల వల్ల యువత భవిష్యత్తు తీవ్రమైన ప్రమాదంలో పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. మత్తు తీసుకుని డ్రైవింగ్ చేయడం వలన జరిగే యాక్సిడెంట్లలో చాలామంది యువత ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. విద్యార్థులు తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్ణయించుకొని, ప్రతిరోజూ ప్రణాళికాబద్ధంగా చదువుతూ జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. యోగ, ధ్యానం, వ్యాయామం ద్వారా ఒత్తిడిని తగ్గించుకోవాలని సూచించారు. పరీక్షల సమయంలో వచ్చే ఒత్తిడిని సరైన ప్రణాళికతో అధిగమించవచ్చని తాత్కాలిక ఉపశమనం కోసం మత్తు పదార్థాలవైపు మళ్లడం భవిష్యత్తును నాశనం చేస్తుందని హెచ్చరించారు. యువత ఆరోగ్యకరమైన అలవాట్లను అలవరచుకొని, కుటుంబానికి, సమాజానికి, దేశానికి ఉపయోగపడే మంచి పౌరులుగా ఎదగాలని ప్రేరణాత్మకంగా పిలుపునిచ్చారు. డీఎస్పీ మొగిలయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో మత్తు పదార్థాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు, ఈ దిశగా ఈగల్ టీమ్ నిరంతరం పనిచేస్తుందని తెలియజేశారు. ఎవరైనా మత్తు పదార్థాలకు బానిసై ఉంటే లేదా డ్రగ్స్ పంపిణీ జరుగుతున్నట్లు తెలిసినా, ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1908 కు సమాచారం అందించాలని సూచించారు. అనంతరం మెడికల్, నర్సింగ్ కళాశాలల విద్యార్థులకి నిర్వహించిన వ్యాసరచన, క్విజ్, డ్రాయింగ్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మానసిక వైద్య నిపుణులు డాక్టర్ హేమలత, ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ వెంకట దాస్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సంధ్య కిరణ్మయి, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ వైస్ డాక్టర్ నాగేశ్వరరావు, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ హనుమంతమ్మ, హెల్త్ ఎడ్యుకేటర్లు శ్రీనివాసులు, మధు, వైద్య, నర్సింగ్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## జన్నారం మండలంలో మహాత్మ జ్యోతిరావు పూలే199వ జయంతి వేడుకలు



**ఖానాపూర్ ఆర్సి మన దునియా (ప్రతినిధి శరత్)ఏప్రిల్:11.**

మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రం లోని డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద సంఘ సంస్కర్త, బహుజనోద్దారకుడు మహాత్మా జ్యోతిరావు పూలే గారి 199 వ జయంతి కార్యక్రమం అంబేద్కర్ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. డా బి ఆర్ అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు సిటిమల భరతకుమార్ మాట్లాడుతూ అంబెద్కర్ తన జీవితం లో ఎన్నోసార్లు మహాత్మా జ్యోతిరావు పూలే మార్గదర్శి అని వారి అడుగుజాడల్లో నడిచి సమాజం లో పేరుకు పోయిన అసమానతలు తొలిగి అట్టడుగు పేదలు ఉన్నత స్థాయిలో ఉండే విదంగా హక్కుల కోసం పోరాటం చేయాలనీ అన్నారు అని , భవిష్యత్తు లో పూలే ని ఆదర్శం గా తీసుకొని అన్ని రంగాల్లో రానించాలని అన్నారు.ఈ కార్యక్రమం లో సిటీమల భరత్ కుమార్ అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు, బోర్లాకుంట ప్రభుదాస్ అంబేద్కర్ అవార్డు గ్రహిత అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు, కోడూరి చంద్రయ్య బి సి కులాల పోరాట సంఘం రాష్ట్ర కన్వినర్,అక్కవత్తుల దేవయ్య అంబేద్కర్ సంఘం జిల్లా సీనియర్ నాయకులు,చేటుపల్లి సత్యం బి సి సంఘం జిల్లా నాయకులు డుమల్ల రమేష్ అంబేద్కర్ సంఘం మండల సీనియర్ నాయకులు, దాముక కరుణాకర్ అంబేద్కర్ సంఘం మండల సీనియర్ నాయకులు, సుల్వ జనార్దన్ బీసీ కులాల పోరాట నాయకులు, రత్నం మాణిక్యం అంబేద్కర్ సంఘం మండల ప్రధాన కార్యదర్శి,విశ్రాంత ఆర్మీ అధికారి గోనె ప్రభాకర్,అంబేద్కర్ సంఘం మండల సీనియర్ నాయకులు కొండూకూరి ప్రభుదాస్,డుమల్ల ప్రవీణ్ అంబేద్కర్ సంఘం మండల నాయకులు, ఐలవేణి రవి బి సి సంఘం మండల నాయకులు,మామిడి విజయ్ సామాజిక వేత్త ఉద్యమ కారుడు,కోట శంకర్, కాంతారావు,ఐలవేణి శ్రీనివాస్ బి సి నాయకులు అంబేద్కర్ సంఘం నాయకులు, బహుజన సంఘాలు మరియు అన్నివర్గాల నాయకులు హాజరై జ్యోతిరావు పూలే కి నివాళులు ఆర్పించడం జరిగింది.

## వంగపల్లి గ్రామంలో, మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**పూలే ఆశయాలు యువతకు ఆదర్శం, నాయకులు**

**బచ్చల శ్రీకాంత్ మన దునియా ప్రతినిధి, కమలాపూర్**

కమలాపూర్ మండలం వంగపల్లి గ్రామంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పూలే విగ్రహానికి నాయకులు, గ్రామస్థులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు మహాత్మ జ్యోతిరావు పూలే సామాజిక న్యాయం, సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు అని పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళా విద్యాభివృద్ధి, దళితుల హక్కుల పరిరక్షణ, పేదల అభ్యున్నతి కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు.నేటి సమాజంలో కూడా పూలే ఆశయాలు ఎంతో ప్రాముఖ్యమైనవని, యువత ఆయన చూపిన మార్గాన్ని అనుసరిస్తూ విద్య, సామాజిక చైతన్యం, సమానత్వం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.వేడుకల సందర్భంగా గ్రామ యువత పెద్ద ఎత్తున పాల్గొని పూలే, ఆశయాలను తెలుసుకుంటూ సమాజ సేవలో ముందుండాలని సంకల్పం వ్యక్తం చేశారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు చిలువేరు సంపత్, గ్రామ వార్డు సభ్యులు ఎలుకటి అశోక్, ఎలుకటి అనిల్, జేరిపోతుల విజయ, సారంగపాణి, పోడేటి రమేష్, మాజీ సర్పంచ్ కమల సారయ్య, చిలువేరు రవి, దొనికెల ధర్మేందర్, కడారి గణేష్, కోవరజు సాగర్, నకిర్త సాంబయ్య, ఆకునూరి సుధాకర్, ఆకులూరి మల్లేష్, నంద సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## ఫీజు రీయింబర్స్మెంట్ పథకం" ఎత్తివేతకు ప్రభుత్వ కుట్ర....
## ఏ బి వి పి వరంగల్ విభాగ్ కన్వీనర్ ఆరెపెల్లి సుజిత్

**మన దునియా,హనుమకొండ బాలసముద్రం,:ఏప్రిల్ 11**

హనుమకొండలోని బాలసముద్రంలో ఏబీవీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో ఏబీవీపీ వరంగల్ విభాగ్ కన్వీనర్ ఆరెపల్లి సుజిత్ మాట్లాడుతూ.. పేద,బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉన్నతవిద్యను ఉచితంగా అందించాలనే సదుద్దేశంతో తీసుకొచ్చిన "ఫీజు రీయింబర్స్మెంట్" పథకాన్ని ఎత్తివేసేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్ర పన్నుతున్నదని,దీనిని ఏ బి వి పి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు ఏ బి వి పి వరంగల్ విభాగ్ కన్వీనర్ ఆరెపల్లి సుజిత్ తెలిపారు.ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలపై ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు హైకోర్టును ఆశ్రఉంచినప్పుడు,ప్రభుత్వం ఈ అంశంపై కౌంటర్ దాఖలు చేయాలని గౌరవ హైకోర్టు పదే పదే కోరినప్పటికీ ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయని కారణంగానే "విద్యార్థుల దగ్గరనుండే ఫీజులు వసూలు చేసుకోవచ్చని గౌరవ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిందని,ఉద్దేశపూర్వకంగానే ప్రభుత్వం ఈ చర్యకు ఒడిగట్టిందని, ఇది రీయింబర్స్ మెంట్ పథకాన్ని బొంద పెట్టడంలో భాగమే అని అన్నారు.ఈ స్కీమ్ ద్వారా లక్షల మంది పేద వర్గాల పిల్లలు ఇంజనీరింగ్,మెడిసిన్,ఫార్మసీ, లా లాంటి కోర్సులు పూర్తిచేసి దేశ విదేశాల్లో స్థిరపడి వారి కుటుంబాలకు ఆర్థిక భరోసాను ఇస్తున్నారన్నారు.ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా పేద విద్యార్థులకు ఉన్నత విద్య దూరం అయ్యే పరిస్థితి దాపురించిందన్నారు.ఫీజు రీయింబర్స్మెంట్ పథకంపై ఆధారపడి యేటా 14 లక్షల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని,కోర్సుల్లో ప్రవేశం పొందేటప్పుడే ఫీజు ప్రభుత్వమే చెల్లిస్తుందన్న హామీ మేరకే విద్యార్థులు అడ్మిషన్ పొందుతారని,హామీ మేరకు ప్రవేశం పొందాక ఫీజు చెల్లించకుండా, 10000 కోట్ల రూపాయల రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకుండా ప్రభుత్వం విద్యార్థులను నయవంచనకు గురిచేస్తుందన్నారు.విద్య పై ప్రభుత్వం పెట్టే పెట్టుబడి రాష్ట్ర,దేశ అభివృద్ధికి ఉపయోగపడే మానవవనరుల సృష్టి కోసమేనని, ఇది ఏ మాత్రం ఉచిత పథకం కాదని,ఈ విషయాన్ని ప్రభుత్వం,సమాజం అర్థం చేసుకోవాలన్నారు.ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఎన్నికల ప్రచారంలో పేద విద్యార్థులకు విద్యాప్రదాయినిగా ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని బి ఆర్ ఎస్ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తున్నదని,ఈ పథకాన్ని మా




కాంగ్రెస్ ప్రభుత్వమే తీసుకొచ్చిందని,మేము అధికారంలోకి వస్తే బకాయిలు చెల్లించడమే కాకుండా ఇంకా గొప్పగా అమలుచేస్తామని హామీ ఇచ్చారని,తీర అధికారం లోకి వచ్చాక స్వయంగా తానే విద్యా శాఖ మంత్రిగా ఉన్నప్పటికీ ఫీజు రీయింబర్స్మెంట్ పథకం ఎత్తివేతకు కుట్రలు చేస్తున్నారన్నారు.నా దగ్గర పంచడానికి భూములు లేవు,కానీ జీవితాన్ని నిలబెట్టే విద్యను మాత్రం అందిస్తానని పదే పదే వల్లే వేసే రేవంత్ రెడ్డి గారు ఎందుకు పేద విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారో సమాధానం చెప్పాలన్నారు.తల్లిదండ్రులు, విద్యార్థులు,సమాజం అంతా కూడా ప్రభుత్వం చేస్తున్న కుట్రలపై స్పందించాలని,ఏ బి వి పి ఆధ్వర్యంలో ఈ విద్యావ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న ప్రభుత్వంపై చేయబోయే ఉద్యమంలో మాతో పాటు కలిసి రావాలని పిలునిచ్చారు.విద్యార్థులతో గెలుక్కున్న ఏ ప్రభుత్వం ఎక్కువ కాలం నిలువలేదని,నీ ప్రభుత్వానికి కూడా రోజులు దగ్గర పడ్డాయని,నీ ప్రభుత్వ మెడలు వంచైనా సరే ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని కాపాడుకుంటామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కన్వీనర్ దూళిపూడి హరిచరణ్, రాహుల్, నవీన్, అభిలాష్, సిద్దు, శ్రీశైలం అభిలాష్,వెంకటేష్, ఉదయ్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు


## ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి వైపు దుసుకుపోతున్న బుట్టాయిగూడెం సర్పంచ్ జాడి రాంబాబు





**మన దునియా ,వాజేడు, ఏప్రిల్11**

మంత్రి సీతక్క గారి సోర్వతో సుమారు 15 నుండి 20 సంవత్సరాలుగా పాడుబడ్డ రోడ్డును గ్రావెల్ వర్కుతో మొరంతో మరమ్మతు చేయించిన బుట్టాయిగూడెం సర్పంచ్ జాడి రాంబాబు 11-04-2026 నా బుట్టాయిగూడెం లోని ఎస్టీ కాలనీలో సుమారు 15 నుండి 20 సంవత్సరాలలో పాడుబడిన రోడ్డును మంత్రివర్యులు సీతక్క గారి ప్రత్యేక సొర్వతో అలాగే అధ్యక్షులు పైడాకుల అశోక్ యువనేత కుంజ సూర్య ఆదేశాలతో ఈరోజు డోజర్ మరియు జెసిబి తో ముళ్ళకంపలు చెట్లను తొలగించి మొరంతో మర మ్మత్ వేశారు అలాగే లక్ష్మీ దేవర గుడి వరకు రోడ్డు పోశారు మరికొన్ని రోజుల్లోనే సీసీ రోడ్డు



నిర్మించి మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చిన సర్పంచ్ ఈ కార్యక్రమంలో బుట్టాయిగూడెం వార్డు మెంబర్స్ కుమ్మరి కుమార్ సునార్కని ఆనందరావు కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు తాటి రాజబాబు కన్నాయిగూడెం మార్కెట్ కమిటీ డైరెక్టర్ చేర్ప పగిడయ్య మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆలం రాంబాబు మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ గాంధర్ల నర్సింగరావు యూత్ మండల ఉపాధ్యక్షులు కుమ్మరి వెంకట్ యూత్ నాయకులు జనగం నరేష్ జాడి హరీష్ కావేరి లక్ష్మీనారాయణ సునార్కని రమేష్ కుమ్మరి కోటేష్ దుర్గం చంద్రమోహన్ కుమ్మరి రవి సునార్కని విజయ్ బుట్టాయిగూడెం గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## పిల్లల్లో జింక్ లోపం నష్టాలు...

ప్రతి తల్లిదండ్రులకి వారి పిల్లలే ఒక ప్రపంచంగా భావిస్తూ, వారు పడిన కష్టం వారి పిల్లలు పడకూడదు అంటు,వారికి ఏమి ఇష్టమైతే ఆట వస్తువులు కొనివ్వడం,ఇష్టమైన ఆహారాలను అతిగా ఇవ్వడం, సరైన క్రమశిక్షణలో పెట్టకపోవడం వంటి వాటి వల్ల సమాజానికి ఎంత హాని కలుగుతుందో అంతే మోతాదులో వారి ఆరోగ్యం కూడా దెబ్బతింటుందని గ్రహించలేకపోతున్నారు. పిల్లలకు పోషకాహార లోపాలలో తలెత్తడం వాళ్ళ వారి ఆరోగ్యం రోజురోజుకి క్షీణిస్తోందని వైద్య నిపుణులు కూడా హెచ్చరిస్తూ ఉన్నారు.మరి ముఖ్యంగా 10 మందిలో 6 మంది పిల్లలు జింక్ లోపాలతో బాధపడుతున్నారని,దాని వల్ల చాలా అనారోగ్యాలు కలుగుతాయని హెచ్చరిస్తున్నారు కూడా. రోగనిరోధక వ్యవస్థ దెబ్బ తినడం. : పిల్లలు తినే ఆహారాల్లో జింకు లోపం వల్ల,రోగాలకు కారణమైన బ్యాక్టీరియా మరియు ఫంగస్ తో సైనికుడిలా పోరాడే రోగనిరోధక వ్యవస్థ దెబ్బతింటుందని చాలా పరిశోదనాల్లో కూడా తేలింది.కావున ఇమ్యూన్ సిస్టమ్ సరిగా పని చేసేందుకు జింక్ అధికంగా ఉన్న గుమ్మడి కాయ,గుమ్మడి గింజలు,బాదాం,పాలు, అరటిపండు వంటి ఆహారాలను అధికంగా ఇవ్వడం అలవాటు చేయండి. బ్లడ్ క్లాటింగ్ అవకపోవడం..: పిల్లలు తరుచూ దెబ్బలు తగిలించుకుంటూనే ఉంటారు.కొంతమందికి బ్లడ్ కొంతసేపు వచ్చి,గాయం దగ్గర బ్లడ్ క్లాట్ అవుతుంది.కానీ జింక్ లోపం కలవారికి బ్లడ్ గడ్డ కట్టకుండా,దారాలంగా రక్తం వస్తూనే ఉంటుంది. రక్తహీనత ఏర్పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.కావున పిల్లలకు బ్లడ్ క్లాటింగ్ సక్రమంగా జరగాలంటే జింకు ఉన్న ఆహారాలు ఎక్కువగా ఇవ్వడం చాలా అవసరం.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం



# చెపాక్‌లో సంజూ శాంసన్ మెరుపు సెంచరీ... చెన్నై భారీ స్కోరు!




చెన్నై సూపర్ కింగ్స్ బ్యాటర్ సంజూ శాంసన్ అద్భుత సెంచరీతో మెరిశాడు. ఢిల్లీ క్యాపిటల్స్‌తో చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియం వేదికగా జరుగుతున్న మ్యాచ్‌లో సంజూ విధ్వంసక సెంచరీతో కదం తొక్కాడు. కేవలం 56 బంతుల్లో 15 ఫోర్లు, 4 సిక్సర్లతో అజేయంగా 115 పరుగులు సాధించి చెన్నై భారీ స్కోరుకు బాటలు వేశాడు. అతని అద్భుత ఇన్నింగ్స్‌కు తోడు ఆయుష్ మాత్రే అర్ధశతకంతో రాణించడంతో, చెన్నై నిర్ణీత 20 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 212 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది. కాగా, ఐపీఎల్ లో సంజూ శాంసన్ కు ఇది నాలుగో సెంచరీ. ఈ సీజన్ లో మొదటిది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ అక్షర్ పటేల్ ముందుగా బౌలింగ్ ఎంచుకున్నాడు. అయితే, అతని నిర్ణయం సరైంది కాదని చెన్నై బ్యాటర్లు నిరూపించారు. ఇన్నింగ్స్ ఆరంభంలో కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ (18 బంతుల్లో 15) నెమ్మదిగా ఆడి 62 పరుగుల వద్ద తొలి వికెట్‌గా వెనుదిరిగాడు. ఈ దశలో క్రీజులోకి వచ్చిన యువ ఆటగాడు ఆయుష్ మాత్రేతో కలిసి సంజూ శాంసన్ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. వీరిద్దరూ ఢిల్లీ బౌలర్లపై ఎదురుదాడికి దిగారు. ముఖ్యంగా శాంసన్ బౌండరీలతో విరుచుకుపడగా, మాత్రే అతనికి చక్కటి సహకారం అందించాడు. ఈ క్రమంలో రెండో వికెట్‌కు 113 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పారు. మాత్రే కూడా కేవలం 36 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సర్లతో 59 పరుగులు చేసి ఆకట్టుకున్నాడు. అతను 'రిటైర్డ్ అవుట్'గా వెనుదిరిగాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన శివమ్ దూబే (10 బంతుల్లో 20 నాటౌట్) తనదైన శైలిలో మెరుపులు మెరిపించాడు. శాంసన్‌తో కలిసి ఆఖరి 15 బంతుల్లోనే 37 పరుగులు జోడించాడు. మరోవైపు, ఢిల్లీ బౌలర్లు పూర్తిగా తేలిపోయారు. టి. నటరాజన్ 4 ఓవర్లలో ఏకంగా 54 పరుగులు సమర్పించుకోగా, లుంగి ఎంగిడి 41 పరుగులు ఇచ్చాడు. కెప్టెన్ అక్షర్ పటేల్ ఒక వికెట్ తీసినప్పటికీ, 39 పరుగులు ఇచ్చి ఖరీదైన బౌలర్‌గా నిలిచాడు.

# టాస్ గెలిచిన ఢిల్లీ... తొలి విజయం కోసం సీఎస్కే ఆరాటం

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2026 సీజన్‌లో భాగంగా చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్కే), ఢిల్లీ క్యాపిటల్స్ (డీసీ) మధ్య ఆసక్తికర పోరుకు రంగం సిద్ధమైంది. ఈ మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ అక్షర్ పటేల్ టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. దీంతో రుతురాజ్ గైక్వాడ్ నేతృత్వంలోని చెన్నై జట్టు మొదట బ్యాటింగ్ చేయనుంది. ఈ సీజన్‌లో ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ పరాజయం పాలైన సీఎస్కే, ఈ మ్యాచ్‌లో గెలిచి పాయింట్ల ఖాతా తెరిచి బోణీ కొట్టాలని పట్టుదలగా ఉంది. టాస్ అనంతరం ఢిల్లీ కెప్టెన్ అక్షర్ పటేల్ మాట్లాడుతూ.. "పిచ్ బ్యాటింగ్‌కు బాగుంది, అందుకే ఛేదనకు మొగ్గు చూపుతున్నాం. లక్ష్యం ఎంత ఉన్నా ఛేదించడానికే ఇష్టపడతాం. జట్టులో వాతావరణం ప్రశాంతంగా ఉంది. గత ఏడాదితో పోలిస్తే మా జట్టు మరింత సమతూకంగా కనిపిస్తోంది. ఇది రెడ్ సాయిల్ పిచ్ కావడంతో మంచి బౌన్స్ ఉంటుందని అంచనా వేస్తున్నాం. సీఎస్కేను తక్కువ స్కోరుకే కట్టడి చేయడమే మా లక్ష్యం" అని వివరించారు.

మరోవైపు, సీఎస్కే కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ మాట్లాడుతూ.. "పిచ్ కాస్త పొడిగా ఉన్నట్లుంది. టాస్ విషయంలో మేం కూడా 50-50గా ఉన్నాం. ఈ మ్యాచ్ గెలిచి పాయింట్ల ఖాతా తెరవాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. బ్యాటింగ్ విభాగం బాగానే ఆడుతోంది, కానీ కొన్ని కీలక సమయాల్లో విఫలమవుతున్నాం. డివాల్డ్ బ్రెవిస్ తిరిగి జట్టులోకి రావడం సంతోషంగా ఉంది. మాట్ ఎడ్వర్డ్స్ స్థానంలో యువ బౌలర్ గుర్జప్‌నీత్ సింగ్‌కు అవకాశం ఇచ్చాం" అని తెలిపాడు.

అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఎంఎస్ ధోనీ గురించి రుతురాజ్ మాట్లాడుతూ.. "ధోనీ ప్రస్తుతం హోటల్‌లో ఉండి మాకు మద్దతు ఇస్తున్నారు. కానీ, చాలా త్వరలోనే మీరు అతడిని మైదానంలో చూస్తారు" అని చెప్పి అభిమానుల్లో ఉత్సాహం నింపారు.

ఢిల్లీ క్యాపిటల్స్: పాతుమ్ నిస్సంక, కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), సమీర్ రిజ్వీ, అక్షర్ పటేల్ (కెప్టెన్), డేవిడ్ మిల్లర్, ట్రిస్టన్ స్టబ్స్, అఖిబ్ నబీ దార్, లుంగి ఎంగిడి, కుల్దీప్ యాదవ్, టి నటరాజన్, ముఖేశ్ కుమార్.

ఇంపాక్ట్ సబ్స్: విప్రాజ్ నిగమ్, అశుతోష్ శర్మ, కరుణ్ నాయర్, దుష్మంత చమీర, నితీశ్ రాణా.

చెన్నై సూపర్ కింగ్స్: సంజూ శాంసన్ (వికెట్ కీపర్), రుతురాజ్ గైక్వాడ్ (కెప్టెన్), ఆయుష్ మాత్రే, సర్ఫరాజ్ ఖాన్, శివమ్ దూబే, డివాల్డ్ బ్రెవిస్, జేమీ ఓవర్టన్, నూర్ అహ్మద్, అన్షుల్ కంబోజ్, గుర్జప్‌నీత్ సింగ్, ఖలీల్ అహ్మద్.

ఇంపాక్ట్ సబ్స్: మాథ్యూ షార్ట్, అకీల్ హోసేన్, కార్తీక్ శర్మ, ప్రశాంత్ వీర్, మాట్ హెన్రీ.




# చెపాక్‌లో సంజూ మెరుపులు.. పసుపు జెర్సీలో తొలి అర్ధశతకం!



టీ20 ప్రపంచకప్ హీరో సంజూ శాంసన్ ఎట్టకేలకు ఫామ్ అందుకున్నాడు. ఐపీఎల్ పంతొమ్మిదో సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) తరఫున ఆడుతున్న అతను, ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో మెరుపు అర్ధశతకం సాధించాడు. చెపాక్ స్టేడియం వేదికగా చెలరేగిన సంజూ, ఈ సీజన్‌లో తన తొలి హాఫ్ సెంచరీని నమోదు చేశాడు. ఈ సీజన్‌లో ఆడిన తొలి మూడు మ్యాచ్ లలో విఫలమై నిరాశపరిచిన సంజూ, ఈ మ్యాచ్‌లో మాత్రం ఆరంభం నుంచే దూకుడుగా ఆడాడు. ఢిల్లీ బౌలర్లపై ఎదురుదాడికి దిగి బౌండరీలతో విరుచుకుపడ్డాడు. కేవలం 26 బంతుల్లోనే 9 ఫోర్ల సాయంతో 50 పరుగుల మార్కును అందుకున్నాడు. ముకేశ్ కుమార్ బౌలింగ్‌లో సింగిల్ తీసి సీఎస్కే తరఫున తన తొలి హాఫ్ సెంచరీని పూర్తి చేసుకున్నాడు. పసుపు జెర్సీలో ఇదే తొలి అర్ధశతకం కావడంతో సంజూ ఎంతో ఆనందంగా కనిపించాడు. తన కలల జట్టు అయిన చెన్నై తరఫున రాణించాలన్న పట్టుదలతో బరిలోకి దిగిన అతను, ఎట్టకేలకు తన బ్యాట్ పవర్ చూపించాడు. ప్రస్తుతం సంజూ 43 బంతుల్లో 90 పరుగులతో సెంచరీ దిశగా కొనసాగుతున్నాడు. చెన్నై జట్టు 15 ఓవర్లు ముగిసేసరికి ఒక వికెట్ నష్టానికి 160 పరుగులు చేసింది.

# అయ్యర్ కెప్టెన్ ఇన్నింగ్స్.. సన్‌రైజర్స్‌పై భారీ టార్గెట్‌ను ఊదేసిన పంజాబ్

ఐపీఎల్ 2026 సీజన్‌లో పరుగుల వరద కొనసాగుతోంది. న్యూ చండీగఢ్ వేదికగా జరిగిన ఉత్కంఠభరిత మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై పంజాబ్ కింగ్స్ 6 వికెట్ల తేడాతో అద్భుత విజయాన్ని అందుకుంది. సన్‌రైజర్స్ నిర్దేశించిన 220 పరుగుల భారీ లక్ష్యాన్ని మరో 7 బంతులు మిగిలి ఉండగానే కేవలం 4 వికెట్లు కోల్పోయి ఛేదించింది. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (69 నాటౌట్), ప్రియాన్ష్ ఆర్య (57), ప్రభ్‌సిమ్రన్ సింగ్ (51) హాఫ్ సెంచరీలతో చెలరేగి జట్టుకు చిరస్మరణీయ విజయాన్ని అందించారు. భారీ లక్ష్య ఛేదనలో పంజాబ్‌కు ఓపెనర్లు ప్రియాన్ష్ ఆర్య, ప్రభ్‌సిమ్రన్ సింగ్ అదిరిపోయే ఆరంభాన్ని ఇచ్చారు. వీరిద్దరూ సన్‌రైజర్స్ బౌలర్లపై ఎదురుదాడికి దిగి తొలి వికెట్‌కు 99 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. దీంతో పంజాబ్ గెలుపు సులువే అనిపించింది. అయితే, సన్‌రైజర్స్ బౌలర్ శివాంగ్ కుమార్ (3/33) ఒకే ఓవర్‌లో వీరిద్దరినీ ఔట్ చేసి మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. ఈ దశలో క్రీజులోకి వచ్చిన కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (33 బంతుల్లో 69 నాటౌట్) ఆకాశమే హద్దుగా చెలరేగాడు. తనదైన శైలిలో బౌండరీలతో విరుచుకుపడి జట్టును విజయతీరాలకు చేర్చాడు. అంతకుముందు తొలుత బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 219 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఓపెనర్ అభిషేక్ శర్మ (28 బంతుల్లో 74) ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. తన ఇన్నింగ్స్‌లో 5 ఫోర్లు, 8 భారీ సిక్సర్లతో విధ్వంసం సృష్టించాడు. మరో ఓపెనర్ ట్రావిస్ హెడ్ (38)తో కలిసి తొలి వికెట్‌కు 120 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. వీరి దూకుడుతో సన్‌రైజర్స్ భారీ స్కోరు చేయగలిగినా, బౌలర్ల వైఫల్యంతో ఓటమి తప్పలేదు. ఈ విజయంతో పంజాబ్ కింగ్స్ ఐపీఎల్ చరిత్రలో ఓ అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకుంది. డే/నైట్ మ్యాచ్‌లో 215కు పైగా పరుగుల లక్ష్యాన్ని విజయవంతంగా ఛేదించిన తొలి జట్టుగా నిలిచింది. ఈ భారీ ఛేదనతో పంజాబ్ జట్టు ఆత్మవిశ్వాసం రెట్టింపు కాగా, మరోసారి బౌలింగ్‌లో విఫలమైన సన్‌రైజర్స్ కు నిరాశ తప్పలేదు.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం



## నా ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే అసత్య ప్రచారం చేస్తున్నారు: మంగ్లీ

సినీ గాయని మంగ్లీ చుట్టూ ముసురుకున్న ఆర్థిక వివాదం ఇప్పుడు సరికొత్త మలుపు తిరిగింది. మైక్రో ఫైనాన్స్ పేరుతో పది కోట్ల రూపాయల మేర మోసం చేశారంటూ న్యాయవాది సుబ్బారావు చేసిన ఆరోపణలను ఆమె తీవ్రంగా ఖండించారు. కేవలం తన ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే ఉద్దేశపూర్వకంగా ఈ అసత్య ప్రచారానికి తెరలేపారని మంగ్లీ మండిపడ్డారు. లాయర్ సుబ్బారావు తనపై ఫిర్యాదు చేయడానికి ముందే, తానే నార్సింగి పోలీస్ స్టేషన్‌లో ఆయనపై ఫిర్యాదు చేశానని ఆమె వెల్లడించారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న నోట్ల కట్టల దృశ్యాలతో తనకు ఎలాంటి సంబంధం లేదని, ఆ డబ్బు తనది కాదని ఆమె స్పష్టం చేశారు. ఒక మహిళగా, కళాకారిణిగా సమాజంలో తనకున్న గుర్తింపును హననం చేసేలా జరుగుతున్న ఈ కుట్రపై చట్టపరంగా పోరాడతానని మంగ్లీ హెచ్చరించారు. తన వ్యక్తిగత మనోభావాలను దెబ్బతీస్తూ చేస్తున్న ఈ తప్పుడు ప్రచారాలను ఎవరూ నమ్మవద్దని ఆమె కోరారు. కాగా, పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో మంగ్లీ, ఆమె సోదరుడితో పాటు మరికొందరిపై న్యాయవాది సుబ్బారావు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. వారి నుంచి ప్రాణహాని ఉందని ఆయన పేర్కొనడంతో పోలీసులు ఇప్పటికే బీఎన్ఎస్ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. అయితే, తనపై వచ్చిన ఆరోపణలను తిప్పికొడుతూ మంగ్లీ ఎదురుదాడికి దిగడంతో ఈ వివాదం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

## 'జన నాయగన్' లీక్‌పై విజయ్ దేవరకొండ ఆగ్రహం.. ఆ బాధ తనకు తెలుసని వ్యాఖ్య

తమిళ నటుడు విజయ్ నటించిన 'జన నాయగన్' చిత్రానికి సంబంధించిన కొన్ని కీలకమైన ఫుటేజ్ ఆన్‌లైన్‌లో లీక్ కావడంపై టాలీవుడ్ స్టార్ విజయ్ దేవరకొండ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ, చిత్ర బృందానికి తన పూర్తి మద్దతు ప్రకటించారు."'జన నాయగన్' లీక్ వార్త నాకు కోపం తెప్పించింది. నా కెరీర్ ప్రారంభంలో ఇలాంటి అనుభవం ఎదుర్కొన్నాను. ఆ బాధ, నష్టం ఎలా ఉంటాయో నాకు వ్యక్తిగతంగా తెలుసు. ఈ చర్య కేవలం ఒకరిపై దాడి కాదు, నటీనటులు, దర్శకులు, నిర్మాతలు, సాంకేతిక నిపుణులు.. ఇలా ఎందరివో కలలు, శ్రమ దీనిపై ఆధారపడి ఉంటాయి" అని విజయ్ దేవరకొండ తన పోస్టులో పేర్కొన్నారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించి, దీని వెనుక ఉన్న వారిని గుర్తించాలని, లేదంటే ఇది వ్యవస్థ వైఫల్యంగానే చూడాల్సి వస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.విజయ్ దేవరకొండతో పాటు రజనీకాంత్, కమల్ హాసన్, చిరంజీవి, సూర్య వంటి అగ్ర తారలు కూడా ఈ లీకేజీని తీవ్రంగా ఖండించారు. ఇది ప్రమాదం కాదని, వ్యవస్థ వైఫల్యమని కమల్ హాసన్ వ్యాఖ్యానించారు. సర్టిఫికేషన్‌లో జరుగుతున్న విపరీతమైన జాప్యమే పైరసీకి ఆస్కారం కల్పిస్తోందని ఆయన అన్నారు. ఈ నేరానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని రజనీకాంత్ డిమాండ్ చేశారు. హెచ్. వినోద్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో పూజా హెగ్డే కథానాయికగా నటించారు.





# దళపతి ఆఖరి చిత్రానికి పైరసీ సెగ.. పూజా హెగ్డే ఆవేదన

తమిళ చిత్రసీమలో తిరుగులేని ఆధిపత్యం చలాయించిన దళపతి విజయ్, రాజకీయ అరంగేట్రం నేపథ్యంలో నటించిన చివరి సినిమా 'జన నాయగన్' అనేక ఇబ్బందులను ఎదుర్కొంటోంది. సెన్సార్ ప్రక్రియలో జాప్యం కారణంగా విడుదల కాలేకపోతున్న ఈ చిత్రం, అనూహ్యంగా ఆన్‌లైన్‌లో లీక్ కావడం కోలీవుడ్‌తో పాటు భారతీయ చిత్ర పరిశ్రమను షాక్‌కు గురిచేసింది. ఈ దురదృష్టకర పరిణామంపై హీరోయిన్ పూజా హెగ్డే స్పందిస్తూ తీవ్ర ఉద్వేగానికి లోనయింది. వెండితెరపై ప్రేక్షకులకు అద్భుతమైన అనుభూతిని అందించేందుకు వేలాది మంది టెక్నీషియన్లు పడే కష్టం ఈ ఒక్క లీక్‌తో బూడిదలో పోసిన పన్నీరవుతోందని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. ఇది కేవలం ఒక సినిమాకు జరిగిన నష్టం కాదని, కళాకారుల ఆత్మగౌరవంపై జరిగిన దాడి అని ఆమె పేర్కొంది. మరోవైపు, ఈ పైరసీ ఉదంతం సినీ దిగ్గజాలను ఏకతాటిపైకి తెచ్చింది. రజనీకాంత్, చిరంజీవి, సూర్య వంటి అగ్ర తారలు ఈ ఘటనను ముక్తకంఠంతో ఖండిస్తూ, దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఒక చిత్రాన్ని ఇలా అగౌరవపరచడం సమంజసం కాదని, అభిమానులందరూ పైరసీని తిరస్కరించి థియేటర్లలోనే సినిమాను చూడాలని వారు పిలుపునిచ్చారు. ఇప్పటికే చిత్ర నిర్మాణ సంస్థ లీకులకు కారకులైన వారిపై చట్టపరమైన చర్యలకు దిగింది. అక్రమంగా క్లిప్పులను ప్రసారం చేసే సోషల్ మీడియా ఖాతాలపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించింది. సినిమాను కాపాడుకోవాల్సిన బాధ్యత సినీ ప్రేమికులందరిపై ఉందంటూ పరిశ్రమ పెద్దలు గళం విప్పుతున్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2023/85680, Cel1 No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com